ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:192 బుధవారం ,3-9-2025 పేజీలు : 4 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS

లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగ దిన పత్రికకు"

తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.

లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

జనరల్ మేజర్, గ్రూప్ లక్ష్యం ఆఫ్ మీడియా

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

## ప్రధమ మేడ్ ఇన్ భారత్ చిప్‌ను

# విడుదల చేసిన ప్రధాని..

**(న్యూఢిల్లీ నుంచి)**

ఇండియా లో తయారైన అతి చిన్న చిప్ ప్రపంచంలో అతిపెద్ద మార్పును తీసుకువచ్చే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, ప్రస్తుతం భారతదేశ పురోగతిని ఎవరూ అడ్డుకోలేరని పిఎం నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'ఇండియా సెమీకాన్ 2025' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "భారత్ లో తయారైన చిన్న చిప్ ప్రపంచ గతిని మార్చేస్తుంది. మనం ఈ రంగంలోకి ఆలస్యంగా వచ్చినా, ఇప్పుడు మమ్మల్ని ఎవరూ ఆపలేరు" అని అన్నారు. 20వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థను పెట్రోలియం నడిపిస్తే, 21వ శతాబ్దపు భవిష్యత్తును సెమీకండక్టర్లే నిర్దేశిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "ఒకప్పుడు చమురు బావుల నుంచి ఎంత పెట్రోల్ తీశారన్న దానిపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉండేది. కానీ నేడు, ప్రపంచ అసలైన శక్తి ఒక చిన్న చిప్‌లో



ఇమిడి ఉంది. పరిమాణంలో ఇది చిన్నదే అయినా, ప్రపంచ ప్రగతిని వేగవంతం చేసే సత్తా దీనికుంది" అని మోదీ అన్నారు.ఈ కార్యక్రమానికి 40 నుంచి 50 దేశాల ప్రతినిధులు హాజరుకావడమే భారతదేశ యువశక్తి, ఆవిష్కరణలపై ప్రపంచానికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. "ప్రపంచం భారత్‌ను విశ్వసిస్తోంది. మనతో కలిసి సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించేందుకు సిద్ధంగా ఉంది" అని తెలిపారు.ప్రస్తుతం ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లుగా ఉందని, రాబోయే కొన్నేళ్లలో ఇది 1 ట్రిలియన్ డాలర్లను దాటుతుందని అంచనా వేశారని మోదీ గుర్తుచేశారు. ఈ వృద్ధి కారణంగానే పెట్టుబడిదారులు భారత్ వైపు చూస్తున్నారన్నారు. కేవలం బ్యాక్-ఎండ్ పనులకే పరిమితం కాకుండా, డిజైన్ నుంచి తయారీ వరకు పూర్తిస్థాయి సామర్థ్యంతో భారత్ ఎదుగుతోందని తెలిపారు. తమ ప్రభుత్వ విధానాలు తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలతో రూపొందించబడ్డాయని, ఇప్పటికే రెండో దశ సెమీకండక్టర్ మిషన్‌పై దృష్టి సారించామని వెల్లడించారు. "భవిష్యత్తులో మన గుర్తింపు 'డిజైన్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా'నే అవుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## కడపలో

# మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్

**కడప , లక్ష్యం:-**

ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కడప జిల్లా పర్యటనలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రాధాన్యతనిచ్చారు. మంగళవారం కమలాపురం నియోజకవర్గంలోని బుగ్గలేటిపల్లి క్యాంపు కార్యాలయంలో 69వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.ప్రజాదర్బార్‌లో పలు కీలక సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి. కమలాపురం నియోజకవర్గం, సీకే దిన్నె మండలం ఇప్పపెంట గ్రామానికి చెందిన 45 గిరిజన కుటుంబాలు తమను ఆదుకోవాలని మంత్రిని కోరాయి. బుగ్గమక ప్రాజెక్టు వద్ద తాము చదును చేసుకున్న 60 ఎకరాల పోడు భూములకు డీకే పట్టాలు మంజూరు చేయాలని విన్నవించుకున్నాయి. అలాగే కడప-పోరుమామిళ్ల రహదారిలో సిద్ధవటం పెన్నా నదిపై బ్రిడ్జి నిర్మించాలన్న తమ చిరకాల కోరికను నెరవేర్చాలని ఎస్. మోహన్ రెడ్డి అనే వ్యక్తి మంత్రికి విజ్ఞప్తి చేశారు.కొన్ని వ్యక్తిగత, సామాజిక సమస్యలను కూడా ప్రజలు మంత్రి ముందుంచారు. 2008లో ఏపీఐఐసీ సేకరించిన తమ భూమికి



ఇంతవరకు నష్టపరిహారం అందలేదని కొప్పర్తి గ్రామానికి చెందిన చమిడిరెడ్డి జనార్దన్ రెడ్డి వాపోయారు. కడప నగరంలోని రజక కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అక్కాయపల్లె రజక సేవా సంఘం ప్రతినిధులు కోరారు. మరోవైపు, మండల స్థాయిలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా జీతాలు చెల్లించాలని పంచాయతీ రాజ్ మండల లెవల్ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.అందరి సమస్యలను ఓపికగా విన్న మంత్రి లోకేశ్, వచ్చిన వినతులన్నింటినీ పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజలు, కార్యకర్తలతో కలిసి ఫొటోలు దిగారు.

## పవన్ కల్యాణ్‌కి ప్రధాని

# బర్త్ డే విషెస్..



**(న్యూఢిల్లీ నుంచి)**మంగళవారం పుట్టిన రోజు జరుపుకోంటున్న జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎంకు అటు సినీ ప్రముఖులు.. ఇటు రాజకీయ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.. ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు పవన్ కు బర్త్‌డే విషెస్ చెబుతున్నారు..పవన్ కల్యాణ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పారు ప్రధాని మోడీ.. 'శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన లెక్కలేనంత మంది హృదయాల్లో, మనసుల్లో చెరగని ముద్ర వేశారు. సుపరిపాలనపై దృష్టి సారించడం ద్వారా.. ఆంధ్రప్రదేశ్‌లో NDAని బలోపేతం చేస్తున్నారు. ఆయన దీర్ఘాయుష్షుతో కూడిన ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రార్థిస్తున్నాను..' అంటూ ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.

## తరతరాలకు

## గుర్తుండిపోయేనాయకుడు


# హరికృష్ణ



**అమరావతి , లక్ష్యం** మాజీ మంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు నందమూరి హరికృష్ణ 69వ జయంతి సందర్భంగా ఏపీ సిఎం చంద్రబాబు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పట్టుదలకు మారుపేరుగా నిలిచిన గొప్ప వ్యక్తి హరికృష్ణ అని, ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని చంద్రబాబు కొనియాడారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, హరికృష్ణ తన ప్రత్యేక శైలితో, పట్టువదలని స్వభావంతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారని గుర్తు చేసుకున్నారు. "ప్రజాసేవలో తనకంటూ ఓ చెరగని ముద్ర వేసిన హరికృష్ణ, తరతరాలకు గుర్తుండిపోయే నాయకుడు" అని ఆయన అభివర్ణించారు. రాజకీయాల్లో చైతన్య రథసారథిగా ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.రాజకీయ నాయకుడిగానే కాకుండా, ఒక నటుడిగా కూడా హరికృష్ణ అసమానమైన ప్రతిభ కనబరిచారని చంద్రబాబు ప్రశంసించారు. వెండితెరపై ఆయన చూపిన నటన చిరస్మరణీయమని అన్నారు. రాజకీయ, సినీ రంగాలలో తనదైన ముద్ర వేసిన హరికృష్ణ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## ఎరువుల సరఫరాపై

# ఆందోళనవద్దు



- యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు
- మార్క్ ఫెడ్ ద్వారా 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు
- గత ఏడాదితో పోలిస్తే 91 వేల మెట్రిక్ టన్నుల అదనంగా యూరియా సరఫరా
- రసాయన ఎరువుల వినియోగంపై అన్నదాతలకు అవగాహన కల్పించాలి
- తక్కువ మొత్తంలో ఎరువులు, పురుగుమందుల వాడే రైతులకు సబ్సిడీలు
- కాఫీ తోటల తెగుళ్లపై తక్షణం చర్యలు చేపట్టాలి
- ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, పై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, సెప్టెంబరు 2 లక్ష్యం:-**

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు.దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు.

**రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గితే సబ్సిడీలు**

రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**11 ఉద్యాన పంటలకు సాగు ధర దక్కాలి**

రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు ట్రాప్ లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటి హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వైఎస్ఆర్ ఘాట్ వద్ద

# వైఎస్ జగన్ నివాళులు

**ఇడుపులపాయ , లక్ష్యం:-**

వైయస్ఆర్ జిల్లా: దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.సంక్షేమ ప్రదాత.. అభివృద్ధి విధాత.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి నేడు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో కలిసి వైయస్ జగన్ ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైయస్ఆర్ సతీమణి విజయమ్మ, తనయుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైయస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు, వైయస్ఆర్‌సీపీ నేతలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని మహానేతను స్మరించుకున్నారు.వైయస్ఆర్‌కు వైయస్ఆర్‌సీపీ నాయకుల నివాళులుఇడుపుల పాయ వైయస్ఆర్ ఘాట్ వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎంలు నారాయణ స్వామి, అంజాద్ బాషా , మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్, ఎమ్మెల్యే ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర నాథ్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, రఘు రామ్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి, కోరుముట్ల శ్రీనివాసులు తదితరులు వైయస్ఆర్‌కు నివాళులర్పించారు.


## 52వ సీఆర్డీఏ

# అథార్టీ సమావేశం

- రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ
- అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్ కు ఆమోదం
- కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం

**అమరావతి, సెప్టెంబర్ 2: లక్ష్యం:-**

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం




2లో

జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది.

## పుట్టినరోజు శుభాకాంక్షలు..

**అమరావతి, లక్ష్యం:-**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రాజకీయాలకు అతీతంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆయనకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న ఇరువురు నేతల మధ్య ఈ రకమైన అభినందనలు చోటుచేసుకోవడం సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చకు దారితీసింది.మంగళవారం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా విజయసాయి రెడ్డి




సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మంచి ఆరోగ్యంతో, దేశానికి సేవ చేసే శక్తితో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు HBDPawan Kalyan అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జత చేశారు.

# సంపాదకీయం

## అమెరికా ఆవల ప్రపంచం

గత ఏడాది కజాన్‌లో జరిగిన సమావేశంతో పోలిస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య తియాంజిన్‌లో జరిగిన తాజా మీటింగ్ స్నేహపూరిత వాతావరణంలో జరిగింది.షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశం సందర్భంగా జరిగిన ఈ సమావేశాన్ని చరిత్రాత్మకమని చెప్పలేకపోయినప్పటికీ, దీనికి వేరే ప్రాముఖ్యత ఉంది.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు, సుంకాల యుద్ధాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఇద్దరు నాయకులు సమావేశమయ్యారు.సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి జాగ్రత్తగా చేసిన ప్రయత్నంగా ఈ సమావేశాన్ని చాలామంది చూస్తున్నారు.ఉమ్మడి ప్రకటనలో, భారత్, చైనాలు అభివృద్ధిలో భాగస్వాములని, ప్రత్యర్థులు కాదని పేర్కొన్నారు. విభేదాలు వివాదాలుగా మారకూడదని కూడా కోరుకున్నారు.2020లో గల్వాన్ ఘర్షణల నుంచి కొనసాగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో ఇప్పుడు నమ్మకం కలిగించే ప్రయత్నం జరిగింది.ఇద్దరు నాయకులు వాణిజ్యం, సరిహద్దు గురించి మాత్రమే కాకుండా బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం విస్తృత దృక్పథంపై కూడా దృష్టిపెట్టారు.ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా భారతదేశం పరిమిత ఆప్షన్ల మధ్య పరిష్కారం కోసం తహతహలాడుతోంది.రష్యా నుంచి తక్కువ ధరలకు చమురు కొంటున్నందుకు శిక్షగా భారత్‌పై అదనపు సుంకాలను అమెరికా సమర్థించుకుంటోంది.నిజానికి, ఈ చర్యలు భారతదేశాన్ని అమెరికా ఉనికి లేని యురేషియా వేదికల వైపుకు తీసుకెళ్తున్నాయి.ఆర్థిక రంగంలో చూసుకుంటే లోటును తగ్గించడం, వాణిజ్యాన్ని పెంచడంపై చర్చలు మరింత ఆశావహంగా కనిపిస్తున్నాయి. వీటిపై నిర్దిష్టమైన చర్చలు జరగలేదుగానీ చైనాతో వ్యాపారం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందనే రాజకీయ సందేశం కచ్చితంగా ఉంది.వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ప్రస్తావిస్తూ, మూడో దేశ అభిప్రాయం అన్న భావనను తిరస్కరిస్తూ చైనాతో సంబంధాలను అమెరికా ఒత్తిడికి లోబడి నిర్ణయించబోమన్న సందేశాన్ని యూఎస్‌కు భారత్ ఇచ్చింది.తియాంజిన్‌లో ప్రధాని మోదీ, జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ ఒకే వేదికపై కలిసి కనిపించినప్పుడు, ఈ ఫోటో కేవలం ఎస్‌సీఓ హాల్‌కు మాత్రమే పరిమితమయిందిగా భావించలేం.ఇది భారతదేశానికి చాలా ముఖ్యమైన సమయం. కొన్ని రోజుల కిందటే, ట్రంప్ భారత ఎగుమతులపై **50** శాతం సుంకాలను విధించారు. మరో వైపు యూఎస్ ఫెడరల్ అప్పీల్ కోర్టు ఈ సుంకాలు చెల్లవని, చట్టవిరుద్ధమని తెలిపింది. అయినప్పటికీ కేసు సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్నందున అవి అమలులో ఉంటాయి.ఈ సందర్భంలో, అమెరికా ఆంక్షలు, ఒత్తిడికి లక్ష్యంగా మారిన జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి ఒకే వేదికపై మోదీ కనిపించడానికి ప్రాముఖ్యత ఉంది.ట్రంప్ సుంకాలు చాలా అసహజమైనవని, మోదీ-జిన్‌పింగ్-పుతిన్ తియాంజిన్‌లో ఒకే వేదికపైకి రావడం అమెరికాకు సమాధానం అని, ముగ్గురూ కలిసి అమెరికా విధానాల వల్ల ఏర్పడిన ఒత్తిడిని బలంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోదీ చైనా వెళ్లారు. ఇది ఒక ప్రాంతీయ సమావేశంలో పాల్గొనే కార్యక్రమం మాత్రమే కాదు.జిన్‌పింగ్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశం సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. అదే సమయంలో, భారత్‌కు అమెరికా ఆవల భాగస్వాములు, ఇతర మార్గాలు ఉన్నాయని చూపించడానికి ఒక వేదికను ఎస్‌సీఓ సమావేశం అందించింది.ఎస్‌సీఓను నియంతృత్వ దేశాల గ్రూప్‌గా అమెరికా చూస్తుంటుంది. కానీ భారత్, ఇతర సభ్య దేశాలు దీనితో ఏకీభవించవు.భారత్‌కు, దాని ప్రాముఖ్యత మరోలా ఉంది. భారత్ వైపు నుంచి చూస్తే రష్యా, చైనా, మధ్యాసియా దేశాలు, అలాగే ఇరాన్ కూడా ఒకే టేబుల్ వద్ద కూర్చునే వేదిక.చైనాను భారత్ ప్రత్యర్థిలా కాకుండా భాగస్వామిగా చూడాలనే సందేశాన్ని పంపడానికి ఈ శిఖరాగ్ర సమావేశాన్ని చైనా ఉపయోగించుకుంది.స్థిరత్వం గురించి తరచుగా జరిగే చర్చలు మరింత విశ్వసనీయ సంబంధంగా మారగలవా అన్న విషయంలో భారత్‌కు ఈ సమావేశం ఒక పరీక్ష లాంటిది.భారత్‌లోని ప్రజలు వాస్తవాన్ని అర్థం చేసుకున్నారు. సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. చైనాతో భారతదేశానికి **99** బిలియన్ ( సుమారు **8** లక్షల **72** వేల **470** కోట్లు) డాలర్ల వాణిజ్య లోటు రాజకీయంగా తలనొప్పిలా మిగిలిపోయింది. అయినప్పటికీ ఎంత కష్టమైనా సరే... చర్చలు అవసరమని భావిస్తున్నారు.ఆరు దేశాల చిన్న గ్రూప్‌గా ప్రారంభమైన షాంఘై సహకార సంస్థ (ఎస్-సీఓ) ఇప్పుడు పది సభ్య దేశాలు, ఇద్దరు పరిశీలకులు, **14** చర్చా భాగస్వాములతో కూడిన సమూహంగా ఎదిగింది.ప్రస్తుతం ఇది ప్రాంతీయ సంస్థకు సంబంధించి అతిపెద్ద భౌగోళిక ప్రాంతానికి, ప్రపంచంలో ఎక్కువమంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తోంది.వివిధ దేశాలు ఎలా కలిసి పనిచేయవచ్చో ఎస్‌సీఓ ప్రపంచానికి చూపిస్తోందని ఆయన అంటున్నారు. ఇది ఇంకా పూర్తి కానప్పటికీ, దేశాలు కలిసి వస్తే పరస్పర సహకార పరిస్థితిని బలోపేతం చేయవచ్చనడానికి ఇది రుజువని ఆయన అన్నారు.ఈ సమీకరణంలో రష్యా పాత్ర తక్కువేం కాదు. రష్యా నుంచి భారత్ చౌకైన ముడి చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశంగా మారింది. ఇలా చేయడం ద్వారా, భారత్ తన పౌరులను ద్రవ్యోల్బణం నుంచి కాపాడింది.ఈ సంవత్సరం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించనున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.భారత్‌కు సంబంధించి రష్యా కేవలం చమురు, ఆయుధాల సరఫరాదారు మాత్రమే కాదు. ఇది స్వయంప్రతిపత్తికి చిహ్నం. నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు తలవంచకుండా తన సంబంధాలలో సమతుల్యతను కాపాడుకోగలదనడానికి కూడా ఇది రుజువు. నరేంద్ర మోదీ, వ్లాదిమిర్ పుతిన్, జిన్‌పింగ్ కలవడం కచ్చితంగా ఒక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. అయినప్పటికీ రక్షణ, సాంకేతికత, పెట్టుబడి రంగాలలో అమెరికాపై భారత్ ఆధారపడటం కొనసాగుతుంది.మోదీ గతంలో కంటే ఎక్కువగా సమతుల్యతను పాటిస్తున్నారు. ఏదైనా నిర్ణీత ఫార్మాట్‌కు పరిమితం కావడానికి నిరాకరిస్తున్నారు."అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, నరేంద్ర మోదీ, జిన్‌పింగ్ మధ్య అనధికారిక సమావేశ వ్యవస్థను తిరిగి ప్రారంభించాలి. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మకంగా మారగలవు" అని ప్రొఫెసర్ అహ్మద్ అన్నారు.మిత్రదేశాలను మరింత సంతృప్తిపరిచేందుకు ఆయన అమెరికా ప్రభావాన్ని పణంగా పెడుతున్నారు. అమెరికాలో భారీగా పెట్టుబడులు పెట్టాలని ఒత్తిడి రావడంతో జపాన్ వాణిజ్య ఒప్పందం కోసం చర్చలను విరమించుకుంది.ఇది అమెరికాకు సాంప్రదాయకంగా మిత్రదేశాలుగా ఉన్నవి కూడా ఇప్పుడు దానిని వ్యతిరేకించడం ప్రారంభించాయన్నదానికి నిదర్శనం.ప్రత్యామ్నాయాలు ఉన్నాయని నిరూపించినందుకు మోదీకి క్రెడిట్ ఇవ్వాలా? భారతదేశం అమెరికాను వదిలిపెట్టడం లేదు. ఇప్పటికిప్పుడైతే అది జరగదు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం చాలా విస్తృతమైనది, లోతైనది.తమ ముందున్న సవాలు ఒకవైపు ఉండడం కాదు, తన అభీష్టానికి అనుగుణంగా వ్యవహరించడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించుకోవడమని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి తెలుసు.స్నేహితుల నుంచి దూరం కావడం ద్వారా అమెరికా పతనాన్ని వేగవంతం చేసిన అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్‌ను చరిత్ర గుర్తుంచుకుంటే, ఏ ఒక్కశక్తికి తలవంచుండా భారత్ స్వతంత్రంగా వ్యవహరించే స్వేచ్ఛను కాపాడిన నాయకుడిగా మోదీని గుర్తుంచుకుంటుంది.

## మంగళగిరి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**
జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ తిరుమల శెట్టి కొండలరావు గారి ఆధ్వర్యంలో మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా తిరుమల శెట్టి కొండలరావు గారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారికి లక్ష్మీనరసింహస్వామి ఆయురారోగ్యాలు కలిగించాలని జనసేన పార్టీని సమర్థవంతంగా నడిపించే శక్తియుక్తులు ఇవ్వాలని ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని పవన్ కళ్యాణ్ గారి గోత్రనామాలతో లక్ష్మీ నరసింహ స్వామికి విశేషమైన పూజలు నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కట్టా కృష్ణ మొహమాటం అనిల్ బాబు సవరం సైదులు విక్టర్ పాలు మక్కె మస్తాను రామాంజనేయులు హరికృష్ణ వినయ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం

(మొదటిపేజీ తరువాయి )

అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. లిగవర్నమెంట్ కాంప్లెక్స్ కు మౌలిక సదుపాయాలపై ఫోకస్అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం



చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు. లికన్వెన్షన్ సెంటర్లకు భూములురాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హొటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హొటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ విద్యార్థినికి ఆర్థిక సాయం...

**మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలోని పట్టణ పద్మశాలియ బహుతమ సంఘం కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం నాయకులు, పద్మశాలియ ప్రముఖులు ఆర్థిక సహకారంతో ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద విద్యార్థిని వెనిగళ్ళ సాహిత్యకు 70 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేరస్వామి, నాయకుల చేతుల మీదగా సాహిత్యకు నగదు సాయం అందజేశారు. అనంతరం



సంఘం ప్రధాన కార్యదర్శి దామర్ల మాట్లాడారు. సంఘం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పేద విద్యార్థులలో ప్రతిభను ప్రోత్సహిస్తూ వారికి సహాయం అందిస్తూ ముందుకు వెళు తుందన్నారు. విద్యార్థిని సాహిత్య విద్యలో మరింత రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి, సామాజిక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుత్తికొండ ధనుంజయరావు, రామనాథం పూర్ణచంద్రరావు, గంజి రవీంద్రనాథ్, జొన్నాదుల బిక్షారావు, బిట్రా భాస్కరరావు, దామర్ల ప్రసాద్, తిడా త్రిమూర్తులు, జొన్నాదుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో ఘనంగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### - చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం

**మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 54 వ జన్మదిన సందర్భంగా మంగళగిరి పట్టణ చిరంజీవి యువసేన నాయకులు వల్లంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగిందిఈ సందర్భంగా మంగళగిరిలోని శ్రీ కృష్ణ చైతన్య వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ %మీవీజ% ప్రధాన కార్యదర్శి బాణాల నాగేశ్వరరావు,బళ్ళ శ్రీనివాస్ నాయుడు, కాపరౌతు సుందరయ్య, కోర్నేపటి శ్రీనివాస్ రావు,బి శ్రీను, కె డేవిడ్,%జష్త్ర% గంగాధర్ రావు, స్వర్ణకంటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావ్.



# మంద కృష్ణ మాదిగ ట్రాక్ రికార్డ్

- ఇండియాలో 100% సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క ప్రజా నాయకుడు మంద కృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ చిరుగూరి నాగరాజు మాదిగ

**నరసరావుపేట సెప్టెంబర్ 02 (లక్ష్యం న్యూస్)::**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎన్నో అద్భుత విజయాలు సాధించారు అందులో ఎస్సీ వర్గీకరణ సాధించడం వల్ల 25 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి,లక్ష మంది విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు లభించాయి.ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ లు సాధించడం వల్ల వేలాది మంది దళిత గిరిజన ఉద్యోగస్తులు తమ శాఖల్లో పదోన్నతులు పొంది ఉన్నత స్థాయికి ఎదిగారు. గుండె జబ్బుల చిన్నారుల పోరాటం ద్వారా ప్రభుత్వం ద్వారా 2 లక్షల మంది చిన్నారులకు ఉచిత ఆపరేషన్ లు జరిగాయి.రెండు లక్షల మంది చిన్నారుల ప్రాణాలు నిలబడ్డాయి, ఆరోగ్యశ్రీ ద్వారా 9 కోట్ల మంది నిరుపేద తెలుగు ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా పొందడంతో పాటు ప్రాణాలు కాపాడుకొని ఆరోగ్య భద్రతను పొందుతున్నారు.
వికలాంగుల పెన్షన్ ల సాధించడం ద్వారా తెలంగాణలో 8 లక్షల ఆంధ్ర ప్రదేశ్ లో 12 లక్షల మంది వికలాంగులకు లబ్ది చేకూరింది . దాదాపూ 20 లక్షల మంది ఆత్మగౌరవంతో పెన్షన్ పొందుతూ గౌరవంగా జీవించే ఉన్నత స్థితి కలిగింది.వృద్ధులు, వితంతువుల పెన్షన్ ల ద్వారా తెలంగాణలో 30 లక్షల మందికి ,ఆంధ్రప్రదేశ్ లో



సుమారుగా 40 లక్షల మంది మొత్తం 70 లక్షల మంది వృద్ధులు, వితంతువులు పెరిగిన పెన్షన్లు అందుకొని లబ్ది పొందారు.. ఇతరుల మీద అధారపడకుండా గౌరవంతో జీవిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ద్వారా బియ్యం కోటా పెరగడం వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 3 కోట్ల 38 లక్షల నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూరింది పేద వాడికి కడుపు నిండా మెతుకుకు ఉపయోగపడింది. తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం జరిగిన పోరాటం వల్ల సుమారు 500 కుటుంబాలకు లబ్ధి చేకూరింది..దాని వల్ల కుటుంబానికి 10 లక్షల డబ్బుతో పాటు ఒకరికి ఉద్యోగం, మూడు ఎకరాల భూమి లభించింది.అమరుల త్యాగం వృథాగా పోలేదు,ఎవరి మీద ఆధారపడకుండా వారి కుటుంబాలు గౌరవంగా జీవించే స్థితి కలిగింది. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించడం వల్ల దేశ వ్యాప్తంగా కోట్లాది మంది దళిత గిరిజన ప్రజలు సాంఘిక భద్రతను పొందుతున్నారు.అగ్రకుల అహంకార శక్తుల నుండి రక్షణ కోసం పురుడుపోసుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కొన్ని కుట్రల జరిగి ప్రమాదంలో పడితే జాతీయ స్థాయిలో ఉద్యమం చేసి పరిరక్షించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మహిళల మీద జరుగుతున్న హత్యలు అత్యాచారాలను నిరోధించడానికి పోరాటం చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఫలితంగా 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పడ్డాయి.దాని వల్ల హత్యలకు అత్యాచారాలు గురైన వందలాది మంది మహిళలకు న్యాయం జరిగింది. దోషులకు శిక్షలు పడ్డాయి. మహిళలకు సాంఘిక భద్రత కలిగింది.ఇరవై ఏళ్ల క్రితం రద్దు కాబడిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తిరిగి డిల్లి స్థాయిలో పోరాడి మళ్ళీ సాధించడం జరిగింది.దాని ఫలాలు వంద తరాలకు అందబోతున్నాయి. ఇలా చెప్పుకుంటే అనేక పోరాటాలు,అనేక ఫలితాలు ఉన్నాయి.గత ముప్పై ఏళ్ల కాలంలో ఎంచుకున్న అంశం మీద నిర్ణయం తీసుకొని, దాని సాధనకు కార్యాచరణ చేపట్టి , ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేసి ప్రతి డిమాండ్ ను సాధించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ దే ఇండియాలో వంద శాతం సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ చేతిలో అధికారం లేదు, పదవీ లేదు,కానీ కేవలం ఉద్యమ శక్తితోనే కోట్లాది మంది ప్రజలకు లబ్ది చేకూర్చాడు. కులంతో,మతంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ నాయకత్వానిది నేటి ఆధునిక భారతదేశంలో ఉద్యమ శక్తితో, పోరాట పటిమతో ఎన్నో విజయాలు సాధించి , వాటి ఫలాలు కోట్లాది ప్రజలకు అందించిన ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ మాత్రమే ఇలాంటి చరిత్రకు పద్మశ్రీ ఒక ఉపశమనం మాత్రమే ఈ చరితకు ఈ ఘనతకు దక్కాల్సింది చెందాల్సింది ఎంతో ఉంది ప్రజలు ఆ నిర్మాణానికి పునాదులుగా నిలుస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు.

## మంగళగిరి నియోజకవర్గం లో గణేష్ మండపాలను సందర్శించనున్న ఐటి , విద్య శాఖల మంత్రి నారా లోకేష్

**మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్) :-** సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి టౌన్ పోలకంపాడు గణేష్ మండపంను సందర్శిస్తారు. - సాయంత్రం 4:30 గంటలకు పాత మంగళగిరి సీతారామ కోవెలలో ఛత్రపతి శివాజీ యూత్ గణేష్ మండపంను సందర్శిస్తారు.- 5 గంటలకు సత్తెనపల్లి సుబ్బయ్య సెంటర్లో గల గణేష్ మండపంను సందర్శిస్తారు.- 5:30 గంటలకు జీ.ఆర్ స్కూల్ వద్దగల గణేష్ మండపంను సందర్శిస్తారు.- 6గంటలకు తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో గణేష్ మండపంను సందర్శిస్తారు- 6:30 గంటలకు తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్ లో గణేష్ మండపంను సందర్శిస్తారు

## రాయపూడిలో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న

# సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం సందర్శించిన మంత్రి నారాయణ..

మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)
.....నారాయణ..మంత్రి....
3 లక్షల చదరపు అడుగుల తో సీఆర్డీఏ కార్యాలయం నిర్మాణం జరుగుతోంది
2014-19 లోనే ఈ కార్యాలయం పనులు చాలావరకూ పూర్తయ్యాయి
గత ప్రభుత్వం మూడుముక్కలాటతో నిర్మాణాలు మధ్యలో నిలిపేసింది
సీఆర్డీయే కార్యాలయం కోసం ప్రతిసారీ అమరావతి నుంచి విజయవాడ వెళ్లాల్సి వస్తుంది
కొన్ని మున్సిపల్ డీపార్టుమెంట్లు. మంగళగిరి.. తాడేపల్లి లో ఉన్నాయి
మున్సిపల్ శాఖలో అన్ని డిపార్టుమెంట్లు ఈ కార్యాలయంలోకి వస్తాయి
ప్రజలకు పాలన సులభం చేయడానికే. సీఆర్డీఏ కార్యాలయ భవనం ఏర్పాటు చేశాం
ఈ నెలాఖరులోగా మంచి రోజు చూసి సీఆర్డీఏ కార్యాలయం ప్రారంభిస్తాం



# నాయీబ్రాహ్మణ జేఏసీ ఏపీ గౌరవసలహాదారులు గా

## డాక్టర్ లంకా వెంకటేశ్వరావు ...

**గుంటూరు సెప్టెంబర్ 2 లక్ష్యం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర గౌరవ సలహాదారులు గా డాక్టర్ లంకా వెంకటేశ్వరావు రిటైర్డ్ డిఐజి రిజిస్టేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ ఏలూరు వారిని మంగళవారం నాడు తీసుకోవటం జరిగింది అని నాయీబ్రాహ్మణ జేఏసీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు తెలిపారు డాక్టర్ లంకా వెంకటేశ్వరావు జేఏసీ కి గౌరవ సలహాదారులు గా మూడు సంవత్సరాల కాలం కొనసాగుతారని పేర్కొన్నారు. డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు స్పందిస్తూ మానవుడు పుట్టినా గిట్టినా సమాజం లో



నాయీబ్రాహ్మణుల పాత్ర క్రియాశీలమని, అనాదిగా నాదం వేదం వైద్య సేవలు నిస్వార్థం గా అందించటంలో నాయీబ్రాహ్మణులు అగ్ర స్థానంలో నిలిచారని అట్టి గొప్ప నాయీబ్రాహ్మణ కుల జేఏసీ కి నన్ను రాష్ట్ర గౌరవ సలహాదారులుగా తీసుకోవటం ఎంతో ఆనందం గా ఉందని నాయీబ్రాహ్మణులు ఆత్మగౌరవం హక్కుల కోసం చేసే ప్రతి పనిలో నా పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.రాష్ట్ర గౌరవ సలహాదారులుగా నాకు బాధ్యతలు ఇచ్చిన నాయీబ్రాహ్మణ జేఏసీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు కి ప్రత్యేకం గాలంకా వెంకటేశ్వరరావు ధన్యవాదములు తెలిపారు.

## డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జిన్నారం సెప్టెంబర్ 02 ( లక్ష్యం ప్రతినిధి )**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దివంగత మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమప్రాధాత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ. మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..పేదల సంక్షేమ పథకాల పితామహుడు, రైతు భాంధువుడు, అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, వైఎస్ సార్ అని కొనియాడారు..పేద ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు వైఎస్ సార్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ విధేయుడు కార్యకర్తల గుండె ధైర్యం వైయస్సార్ అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన పార్టీ నాయకులు, నాయకులు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆశయాలు సాధించే వారే ఆయనకు నిజమైన వారసులు...

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ.

**చిలకలూరిపేట సెప్టెంబర్ 2 లక్ష్యం న్యూస్**

తండ్రి రక్తం పంచుకు పుట్టినవాడు కొడుకు అయితే తండ్రి ఆశయాలు సాధించడం కోసం అంకిత భావంతో పోరాడేవారు మాత్రమే నిజమైనవారసులనినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది.అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి, సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ భారత దేశంలోని వివిధ రాష్ట్రాలను పరిపాలించిన అగ్రగణ్యులైన ముఖ్యమంత్రులలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రథముడు, చిరస్మరణీయుడు అని అన్నారు. తనను రాజకీయంగా ఉన్నత స్థితికి చేర్చిన కాంగ్రెస్ పార్టీని గాంధీ నెహ్రూ కుటుంబాన్ని వైయస్సార్ అపారంగా ప్రేమించారని కృతజ్ఞతా భావంతో రాహుల్ గాంధీని



ప్రధానమంత్రిని చేయడమే జీవిత లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. తండ్రి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరి రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు చేపట్టి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం కోసం శ్రమిస్తున్న వైఎస్ షర్మిల రెడ్డి రాజశేఖర్ రెడ్డి నిజమైన రాజకీయ వారసురాలని అన్నారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించే పీఎంపీ, ఆర్ఎంపీలను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి వైద్య సేవలు ఉపయోగించుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్సార్ అని కొనియాడారు. వైయస్సార్ జీవిత చరిత్రను పలనాడు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ రెడ్డి వివరించారు. వైయస్సార్ చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా వైయస్సార్ విగ్రహానికి నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ, సోమేపల్లి సాంబయ్య విగ్రహానికి యడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొండితోక ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నసీరుద్దీన్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాష్టి నాగాంజనేయులు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రెడ్డెం నర్సిరెడ్డి, నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు,జిల్లా కాంగ్రెస్ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు, రాహుల్ సేన నాయకుడు షేక్ లాలు, నాదెండ్ల మండల కాంగ్రెస్ నాయకుడు నందిగం సాంబయ్య నాదెండ్ల మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాగూర్ వలి చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజా బుడే యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారు చోల స్వప్న కుమార్ మైనారిటీ నాయకులు షేక్ దాదాసాహెబ్, షేక్ మస్తాన్ వలి, షేక్ మునీర్ ఎస్ రామకృష్ణ, కోవూరి రాజా ఎస్టి విభాగం నాయకులు కేతావతు సాంబశివ నాయక్,భీమా నాయక్, గేరా ఎలిజిబెత్ రాణి జి శ్రీనివాసరావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు

**- పెద్దవడ్లపూడిలో గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్**

**మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో రాష్ట్ర మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మంగళవారం మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పెదవడ్లపూడి గ్రామం లో కొత్తపాలెం, లూథరన్ చర్చి




రేషన్ డిపోల వద్ద స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు... ఈ సందర్భంగా జవ్వాది మాట్లాడుతూ “కూటమి ప్రభుత్వం పేదల జీవనోన్నతికి, సమర్థవంతమైన రేషన్ సరఫరాకు దృష్టి పెట్టింది. ప్రతి వ్యక్తి సకాలంలో, నాణ్యమైన రేషన్ పొందేలా ఈ పథకాలను కొనసాగిస్తాం” అని అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయంగా పారదర్శకంగా రేషన్ అందుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, నడపన దుర్గారావు, అన్నే చంద్రశేఖర్,కఠారి సాంబయ్య, చింతల ఏడుకొండలు, జాలాది సందీప్, బొర్రా శ్రీకాంత్, ఉల్లంగి శ్రీనివాసరావు, నాగేశ్వరావు,భీమినేని రాఘవయ్య,కొప్పాక ఓంకార్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పోతారం గణేష్ మండపాలను

## సందర్శించిన బొల్లారం సీఐ

**జిన్నారం సెప్టెంబర్ 02 (లక్ష్యం ప్రతినిధి)**

జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ చెట్ల పోతారం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన ఘన నాయకుడిని మండపాన్ని సోమవారం బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి సందర్శించారు యూత్ సభ్యులతో మండపం వద్ద మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇబ్బందికరంగా ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని అందరూ కలిసిమెలిసి పండుగ వాతావరణం లో గణనాయకుని శోభాయాత్ర నిర్వహించాలని యూత్ సభ్యులతో మాట్లాడారు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సీఐ తో తప్పకుండా గ్రామ ప్రజలందరూ కలిసి కన్నుల పండుగ ఈ గణేష్ నిమజ్జనం జరుపుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మద్దూర్ పటేల్ బాలయ్య నార బోయిన శ్రీనివాస్ పులిగిల్ల సాయి భరత్ ప్రవీణ్ వర్మ పెండలి బాబు నార బోయిన అగమయ్య నార బోయిన నాగేంద్రబాబు నారబోయిన శేఖర్ దాదిగూడెం అశోక్ కుమార్ పెండలి ప్రవీణ్ కుమార్ నార బోయిన రవి చక్రవర్తి బంధం కొంమ్ము వెంకటేష్ పట్నం వినోద్ కుమార్ నిఖిల్ వర్మ గోసాల శివకుమార్ దాది



గూడెం అజయ్ కుమార్ మద్దూర్ బంధం కొమ్ము నరేందర్ పటేల్ మదన్ భాను గౌడ్ భరత్ గౌడ్ మంజునాథ్ సంచార శివ మద్దూర్ పటేల్ వినయ్ కుమార్ పట్నం భాను నారా బోయిన సాయి పెండలి మణి వర్ధన్ బాలు గారి ప్రవీణ్ దాది గూడెం నంద క్రిష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన

## టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావ్.



**మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పండుగ వాతావరణంలో తాడేపల్లి పట్టణ ప్రాంతంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ**

**మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**

తాడేపల్లి పట్టణ పరిధిలోని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు పుష్కలంగా అందుతున్నాయని అన్నారు. ఆర్థిక ఇబ్బంది ఉన్నా సరే దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతి ఇంటికి స్మార్ట్ కార్డులు అందజేస్తారని, వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దనే రేషన్ అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

# బర్తడే నాడు సేవా కార్యక్రమాలు

### -పుస్తకాలే కాదు స్కూళ్లలో మొక్కలు పంచుతాం-జొన్న రాజేష్




**మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**

పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఉండవల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 11 గంటలకు 300 మంది విద్యార్థులకు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచనల మీర జనసేన నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన రాష్ట్ర ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, జనసేన ఉండవల్లి గ్రామ అధ్యక్షులు రాజా రమేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లెటూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పిల్లలు అంటే చాలా ఇష్టమని.. మధ్యాహ్నం ఆహార పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టిన ఘనత ఆయనదేనని అన్నారు. ఉచిత పుస్తకాలతో పాటు.. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుకూలంగా ప్రతి స్టూడెంట్ మొక్కల్లో తన స్నేహితుడిని వెతుక్కోవాలని... అలా ప్రతి విద్యార్థి నుంచి స్నేహితుడు రూపంలో ఒక్కొక్క మొక్కను ప్రతి విద్యార్థికి అందజేస్తామని... స్నేహితుడు రూపంలో ఉన్న మొక్కను అపురూపంగా చూసుకున్న విద్యార్థులకు సంవత్సరకాలం తర్వాత ప్రత్యేక బహుమతులను సైతం అందజేస్తామని పేర్కొన్నారు. కూటమి నేతలతో పాటు.. విద్యార్థులు సైతం హ్యాపీ బర్త్డే టూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చముందేశ్వరి దేవి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జనసేన పార్టీ ఉండవల్లి ఉపాధ్యక్షులు నక్కా రాజేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి బాబా శంకర్,మండల ఉపాధ్యక్షులు తంబీ, జనసేన నాయకులు దాసరి మల్లేశ్వరరావు, గాజులసాయి తేజ, సామల శశి, గని, తెలుగుదేశం నాయకులు బసివి రెడ్డి,లగుడు మౌనిక,భార్గవ్, సనక బుజ్జి బాబు, లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మంగళగిరి సెప్టెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**

ఈ రోజు ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జనసేన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో %ఙూ్రామీ×ణజ% చైర్మన్ - జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు పాల్గొని నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, %మీవీజ% అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంజి చిరంజీవి, కంకణాల శంకర్, %మీవీజ% కార్యదర్శి %డ% మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరుమలశెట్టి మురళీకృష్ణ, %మీవీజ% కార్యదర్శి బళ్ళ ఉమామహేశ్వరావు, జనసేన యువజన నాయకులు చిట్టెం అవినాష్, తాడేపల్లి పట్టణ 19 వార్డు ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వీరిశెట్టి జ్యోతి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని 5వ వార్డులలో కమీషనర్ వేణుబాబు పర్యటించారు. మురుగునీటి కాలువలలో పూడుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. పెరిగిన పిచ్చికంప చెట్లను నరికివేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వేణుబాబు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. పూల కుండీలు, పాత టైర్లు తదితర వాటిలో నీరు లేకుండా చూడాలన్నారు. చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్తకుండీలలో వేయాలని సూచించారు. పూడికతీత, పిచ్చిచెట్లు, మురుగును తొలగించినందుకు స్థానిక టిడిపి నాయకులు నర్ల రాముడు మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



పూడికతీత పనులు చేయిస్తున్న మున్సిపల్ కమీషర్ వేణుబాబు

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2 ( లక్ష్యం ప్రతినిధి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహాదేవపురం కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ముఖ్యఅతిథిగా హాజరై ఆ మహనీయుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి అనేక సంక్షేమ పథకాలను



ప్రవేశపెట్టిన నాయకుడి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ,విగ్రహ దాత మరియు ఆర్గనైజర్ శ్రీ రామచంద్రారెడ్డి మహదేవపురం కాలనీ అధ్యక్షులు వెంకట రెడ్డి ,ప్రధాన, కార్యదర్శి ప్రసాద్ దుగ్యాల , సొంటి రెడ్డి పున్నారెడ్డి, గోపాల్, అసోసియేషన్ సభ్యులు జగదీశ్ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ ,దిలీప్ కుమార్ ,మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి , యాదగిరి చారి ,శ్రీనివాసరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# వినాయకుడి సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 02 ( లక్ష్యం ప్రతినిధి)**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ పరిధి పోచమ్మబస్తీలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తుల విశేష స్పందనతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొని వినాయక స్వామిని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజుల రామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్, గోపాల్ గౌడ్, ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఘనంగా నిర్వహించారని, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా, ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, దాసు, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేష్,



శేఖర్, భరత్, జీవన్, ఉల్లాస్ రెడ్డి,అనిల్, వంశీ, సాయి నవదీప్, కార్తీక్, ఉపేందర్, శివ, జర్నలిస్టులు పెంటయ్య, పీట్ల శివకుమార్, పాండు ముదిరాజ్, గణేష్, నరేష్, జెల్ల శివ, శివ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ 42% చరిత్రలో నిలిచిపోయే

## ఘటం జిన్నారం కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు స్వీట్లు పంపిణీ,**


**జిన్నారం సెప్టెంబర్ 02 ( లక్ష్యం ప్రతినిధి)**
తెలంగాణ లెజిస్లేటివ్ అసెంబ్లీ 2025 ఆగస్టు 31న, స్థానిక సంస్థల్లో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (%బీఇ%) వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా రెండు ముఖ్యమైన సవరణ బిల్లులు ం పంచాయత్ రాజ్ (మూడవ సవరణ) బిల్ 2025 మరియు మునిసిపాలిటీస్ (మూడవ సవరణ) బిల్ 2025 ం ఆమోదించాయి. రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా ఈ బిల్లులకు మద్దతు తెలిపింది.ఈ నిర్ణయం ద్వారా మొత్తం రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితి తొలగించబడింది.దీనివల్ల బీసీ వర్గాలకు రాజకీయ ప్రతినిధిత్వం మరింత పెరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిర్ణయం సామాజిక న్యాయానికి చారిత్రక మలుపుగా భావించబడుతోంది. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు కలిసి స్వీట్లు పంచిపెట్టి ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ బీసీ వర్గాల హక్కుల కోసం పోరాడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో ఆ పోరాటం ఫలించి, 42% రిజర్వేషన్ సాధ్యమైందని పేర్కొన్నారు. ఇది సామాజిక న్యాయానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి నివాళులు అర్పించిన డీసీసీ ప్రెసిడెంట్ అలెగ్జాండర్

**నరసరావుపేట టౌన్ సెప్టెంబర్ 02 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ ప్రెసిడెంట్ గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం అలెగ్జాండర్ మీడియాతో మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు చేసిన మంచి పనులు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని ముఖ్యంగా ఆయన అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్,పేదలకు ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేశారని దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మొదటిసారిగా ఆరోగ్యశ్రీ



పథకాన్ని తీసుకొచ్చి పేదవాడికి కార్పొరేట్ వైద్యశాలలో ఉచితంగా గుండె ఆపరేషన్ ఇతర ఆపరేషన్లు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారి ఇంటిలో పిల్లలు ఉన్నత చదువులు చదివి డాక్టర్లు,ఇంజనీర్లు ఉన్నత స్థానాలకు ఎదిగారు ఆయన అమలు చేసిన పథకాల వల్ల ఈరోజు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ లలో అనేకమంది పిల్లలు ఉన్నత స్థానాలు చేరుకునే విధంగా కృషి చేశారు అని అన్నారు వారి స్ఫూర్తితో షర్మిలా రెడ్డి నాయకత్వములో రాహుల్ గాంధీ నీ ప్రధానిగా చేసి వైయస్ రాజశేఖరరెడ్డి చివరి కోరిక నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.ఎం భాష , సీదా కృష్ణ,పూర్ణ చంద్రరావు ,సీదా సత్యం,సుధాకర్, నాగూర్, పేపర్ జిలానీ, సుభానీ, ప్రసాద్,కాజా, కొండలు,శివ ,అభిమానులు కార్యకర్తలు పాల్గొనినారు.

## నాటి పాలకుల ప్రోద్బలంతో నమోదైన తప్పుడు కేసులు కనుకే న్యాయస్థానం కొట్టేసింది : ప్రత్తిపాటి.

**- శాంతియుతంగా చేస్తున్న నిరసనను అడ్డుకొని మమ్మల్ని స్టేషన్లకు తరలించారు : ప్రత్తిపాటి.**
**- ఆనాడు మేం చెప్పేది వినకుండా నాటి అవినీతి మంత్రి ఆదేశాలను పాటించి, తాము తప్పుచేసినట్టు ఎలాంటి ఆధారాలు లేకపోయినా మాపై కేసులు పెట్టారు: ప్రత్తిపాటి**
**- పోలీసులు నమోదు చేసిన కేసుల్లో తాము నేరం చేశామనడానికి ఎలాంటి ఆధారాలు లేనందునే నేడు న్యాయస్థానం వాటిని కొట్టేసింది : ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట సెప్టెంబర్ 2(లక్ష్యంన్యూస్):**
జగన్ ప్రభుత్వంలో పౌరుల ప్రాథమిక స్వేచ్ఛను హరిస్తూ నియంత్రత్వపోకడలతో వ్యవహరించిన తీరుని న్యాయస్థానాలు ఇప్పటికీ తప్పుపడుతూనే ఉన్నాయి. చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయస్థానం తాజాగా గత ప్రభుత్వం ఆనాడు నిరంకుశత్వ విధానాలతో టీడీపీ శ్రేణులపై పెట్టిన తప్పుడు కేసుల్ని కొట్టివేస్తూ (మంగళవారం) తీర్పు వెలువరించింది. నంద్యాలలో ఆనాడు టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీ ఎత్తున నిరసనకు దిగాయి. చిలకలూరిపేట సమీపంలోని యడ్లపాడు వద్ద జాతీయ రహదారిపై ధర్నా చేపట్టాయి. టీడీపీ శ్రేణుల్ని అడ్డుకునే క్రమంలో శాంతియుతంగా నిరసన చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఆనాటి పాలకుల ఆదేశాలతో పోలీసులు లాఠీఛార్జ్ జరిపారు. అంతటితో ఆగకుండా ప్రత్తిపాటి సహా నియోజకవర్గంలోని పలువురు కీలక నేతలపై తప్పుడు కేసులు నమోదుచేసి, అరెస్ట్ చేశారు. నాడు నమోదైన కేసుల విచారణ నేటివరకు కొనసాగింది. ప్రత్తిపాటి పుల్లారావుతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటివరకు ఆ కేసులు విచారణను ఎదుర్కొన్నారు. తమపై ఆనాడు పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని, శాంతియుతంగా నిరసన తెలియచేయడం ధర్నాచేయడం, నిరసన తెలియచేయడం తమ హక్కుల్లో తప్పెలా అవుతుంది. భావప్రకటనా స్వేచ్ఛలో భాగంగా ఆనాటి వైపీపీ ప్రభుత్వ తీరుని తాము ప్రశ్నించామని టీడీపీ నాయకులు, కార్యకర్తలు వారి న్యాయవాదులద్వారా న్యాయమూర్తి ఎదుట బలంగా తమ వాదనలు వినిపించారు. రెండు కేసుల్లో ప్రత్తిపాటి సహా 51 మంది టీడీపీశ్రేణులపై తప్పుడు కేసులు..
యడ్లపాడు వద్ద జరిగిన ధర్నాలో పుల్లారావు తో కలిపి 21 మందిపై నమోదైన తప్పుడు కేసు (సీసీ 208/24), కోటప్పకొండ సమీపంలోని ఈటీ వద్ద, నాటి వైపీపీ నేతల ప్రోద్బలంతో పోలీసులు టీడీపీ శ్రేణుల్ని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఆనాడు మాజీమంత్రి ప్రత్తిపాటి చేపట్టిన నిరసనకు సంబంధించి నమోదుచేసిన కేసులో (సీసీ- 44/2024) ఆయనతో సహా 30 మందిపై నాటి పోలీసులు తప్పుడు అభియోగాలు మోపారు. నాటినుంచి జరిగిన వాదోపవాదాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం నేడు తీర్పు వెలువరించింది.

**నేరాలు రుజువు కానందున...**

చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నరేంద్ర రెడ్డి నేడు న్యాయస్థానంలో కొట్టివేశారు. టీడీపీనేతలపై నమోదైన తప్పుడు కేసులకు సంబంధించి సరైనా సాక్ష్యాధారాలు లేనందున, నేరాలు రుజువు కానందున కేసులు కొట్టివేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు. టీడీపీ శ్రేణుల తరుపున న్యాయవాదులు ఈవూరి బ్రహ్మానందం, తూబాటి పూర్ణచంద్రరావు, జీ.వీ.హెచ్.ఎస్ ప్రసాద్ తదితరులు తమ వాదనలు వినిపించారు. చట్టాలను, న్యాయస్థానాలను లెక్కచేయక అధికారగర్వంతో విర్రవీగినందుకే జగన్ ను.. వైసీపీని ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారు : ప్రత్తిపాటి.
" నాటి పాలకుల ప్రోద్బలంతో, వారి ఆదేశాలకు అనుగుణంగానే ఆనాడు నాతో సహా పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టారు. తమ నాయకుడి అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ ధర్నాచేయడం, నిరసన తెలియచేయడం తమ హక్కులో



భాగమని చెప్పినా ఆనాడు పోలీసులు వినిపించుకోలేదు. ఎవరో చెప్పినట్టుగా ఒకేసారి నాతో సహా అందరినీ అదుపులోకి తీసుకొని స్టేషన్లకు తరలించారు. తర్వాత నింపాదిగా ఆలోచించి కేసులు కట్టారు. వాటిని ఆనాడే మేం న్యాయస్థానాల్లో సవాల్ చేశాం. ఆనాటి నుంచి వాదనలు జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు తమపై పెట్టినవి తప్పుడు కేసులని, తాము నేరం చేశామనడానికి ఎలాంటి రుజువులు లేవని నిర్ధారించుకున్న న్యాయమూర్తి నేడు తీర్పువెలువరించారు. తమపై పోలీసులు పెట్టిన తప్పుడుకేసుల్ని కొట్టి వేస్తున్నట్టు తెలిపారు. న్యాయస్థానం తీర్పుపై సంతోషం వ్యక్తం చేస్తున్నాను. చట్టాలను, న్యాయస్థానాలను ఖాతరు చేయకుండా అధికారగర్వంతో విర్రవీగి, ఇష్టానుసారం ప్రవర్తించడంతో పాటు, వ్యవస్థలతో కూడా ఆనాటి వైసీపీప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేయించింది. దాని పర్యవసానమే నేడు జగన్ సహా.. వైసీపీనేతలను ప్రజలు నేలకు దింపి, 11 స్థానాలకు పరిమితం చేయడం. అధికారం శాశ్వతం కాదని, ప్రజాభిమానం.. వారికి చేసిన మంచి.. వారు మనపై చూపే ఆదరణే శాశ్వతమనే నిజాన్ని జగన్ ఇప్పటికైనా గ్రహిస్తే మంచిది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి హితవుపలికారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## - పవన్ చిత్ర పటానికి పాలభిషేకం చేసిన జన సైనికులు



**విజయపురిసౌత్: సెప్టెంబర్ 02**
**మంగళవారం ( లక్ష్యం న్యూస్)**
రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను స్థానిక జనసేన అధ్యక్షుడు రాహుల్ ఆధ్వర్యంలో విజయపురిసౌత్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.జనసైనికులు పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి గ్రామంలో ర్యాలీ చేశారు.అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.జనసేన మాచర్ల మండల అధ్యక్షుడు సాంబశివరావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు,బన్ను,రాజు, నాగయ్య,నాని,మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు,ఎరిపల్లి వెంకటేశ్వర్లు,బొబ్బిలి చంద్రశేఖర్,గంటా ధనుంజయ రావు, కట్టారాజు,ఓంకార్,షాహిర్,భాస్కర్,సొరడా అశోక్,రాంచంద్,వినోద్,నజూర్,కోమలాల్,నజీర్ యాదవ్,పండు,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీకే శ్రీ విఘ్నహర్త యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 02 ( లక్ష్యం ప్రతినిధి )**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలోని 35,36,37,38 బ్లాక్ లకు సంబంధించిన గల్లీ గణేష్ మండపం వద్ద శ్రీ విఘ్నహర్త యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు ముఖ్య తిథులుగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వారి చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏకదంతుడిని దర్శించుకొని అన్నప్రసాదాలను స్వీకరించారు.





ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నాడు బ్రిటిష్ పాలలో మగ్గుతున్న మన భారత దేశ ప్రజలను సంఘటితపరచి,స్వాతంత్ర్య సాధన దిశగా చైతన్య పరచడం కోసం 1893,వ సంవత్సరంలో మహనీయుడు బాలగంగాధర్ తిలక్ ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చేపట్టారన్నారు. అంతకుమునుపు ఎవరి ఇళ్లల్లో వారు పూజించుకునే గణనాథుడిని, నాటి నుండి నేటి వరకు దేశ ప్రజలంతా ప్రతి ఏట ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారని కొనియాడారు. ఎప్పుడూ తమ పనుల్లో బిజీగా ఉండే ప్రజలు ఈ ఉత్సవాలలో భాగంగా అందరూ ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకొంటూ మన హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం ఆనవాయితీగా మారిందని, అది మనందరికీ ఎంతో గర్వకారణమని కొనియాడారు. మన ఐక్యతను చాటే విధంగా నాటినుండి నేటి వరకు యువత ముందుండి ఈ వినాయక మరియు దుర్గ నవరాత్రి ఉత్సవాలను భక్తి పారవశంతో ఘనంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చందు, లడ్డు,పవన్,మహేష్, బన్నీ,రామన్,ముజీబ్,విశ్వతేజ్ (మిట్టు), దివ్యతేజ్ (కిట్టు), రోహిత్,డానియేల్, పిలిప్,ఎజికెల్, మోక్షిత్ (అక్కి), అఖిల్ (నాని), సత్యం, శ్రీధర్,తిరుపతి రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, బాన్సాడ వెంకటేష్ మరియు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి:

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవి ప్రసాద్



**విజయపురిసౌత్: సెప్టెంబర్ 02**
**మంగళవారం( లక్ష్యం న్యూస్ )**
అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు,అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మెన్ ఉప్పులేటి దేవి ప్రసాద్ అన్నారు.స్థానిక మాల మహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విజయపురిసౌత్ లో మంగళవారం నిర్వహించిన మాలల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దేవి ప్రసాద్ మాట్లాడుతూ మాలలు ఐకమత్యం గా ఉంటూ ముందుకు సాగాలన్నారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాల మహానాడు చీఫ్ అడ్వైజర్ కాంట్రాక్టర్ లక్ష్మయ్య,మాల ఐక్య సేవా సమితి అధ్యక్షుడు స్టాలిన్ బాబు,హైకోర్టు అడ్వకేట్ లు గుర్రం రామారావు, కూరపాటి కిషోర్ బాబు,ఆర్పీఐ స్టేట్ సెక్రటరీ పిల్లి రాజు,పురాణం శ్రీను,చింతమల్ల శ్రీను,మీసాల వెంకటేశ్వర్లు,పిల్లి రాజబాబు,కట్టారాజు,వెంకట నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి గుండెల్లో చెరిగిపోని జ్ఞాపకం డాక్టర్ వైఎస్ఆర్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
పేదల గుండెల్లో చెరిగిపోని జ్ఞాపకం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పిన్నెల్లి రమా, పార్టీ నాయకులు, కార్యకర్తలు మాచర్ల బస్టాండ్ సెంటర్లో ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమా మాట్లాడుతూ వైయస్ఆర్ మన నుంచి దూరమై నేటికి 16 సంవత్సరాల్కెందని, సంక్షేమం, అభివృద్ధి,



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

దూరదృష్టి, విశ్వసనీయత వంటి మాటలు విన్నప్పుడల్లా ఆయనే గుర్తొస్తారన్నారు. ఆయన దూరదృష్టితో తీసుకున్న అనేక పథకాలు, నిర్ణయాలు అద్భుత ఫలితాలనిచ్చాయన్నారు. సంక్షేమ పథకాల్లో చెరగని సంతకం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్‌దని ఆయన మన ముందు లేకపోయినా పేదల హృదయాల్లో ఎన్నటికీ నిలిచియుంటారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణి

**ముఖ్య అతిథులుగా హాజరైన జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి**



**జిన్నారం సెప్టెంబర్ 02 ( లక్ష్యం ప్రతినిధి)**
ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన నిత్యావసర వస్తువుల కిట్లను జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పంపిణి చేసారు.వినాయక నవరాత్రుల పురస్కరించుకొని ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్న 20 కుటుంబాలకు సుమారు 52,000 రూపాయల విలువైన నిత్యావసర వస్తువుల కిట్లను జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణి చేసారు.ఈ సందర్బంగా కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ ఆశ్రి సొసైటీ ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులలో వరుసగా 9 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు.ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అదే భక్తి%-%భావంతో 9 రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో ఆశ్రి సొసైటీ ఫౌండర్స్ ప్రపూర్ణ రెడ్డి, రామ్‌కిశోర్ రెడ్డి,నిశాంత్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్స్ టీ.సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు యాదగిరి, రత్నం, బీరప్ప హాజరైయ్యారు.

# బ్రాహ్మణ కోడూరు లో గణనాధుని ఘనంగా విగ్రహ నిమజ్జన కార్యక్రమం..



**గుంటూరు జిల్లా, పొన్నూరు**

పొన్నూరు సెప్టెంబర్ 2( లక్ష్యం న్యూస్) గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరు గ్రామంలో గత ఏడు రోజులుగా వినాయక పూజా కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వినాయక చవితి మొదలు మంగళవారం వరకు ప్రతిరోజు గణనాథునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు, కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈరోజు అనగా మంగళవారం వినాయకుని విగ్రహం భారీ ఊరేగింపు తో మంగళవారం విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారని. విగ్రహ కమిటీ అధ్యక్షులు కర్నాటి వెంకట రవి కిరణ్ సాగర్ తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జ నా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు...

# దండుగుల స్వామి ఘనంగా జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 02 ( లక్ష్యం ప్రతినిధి)**

గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షులు, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, దండుగుల స్వామి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే అభిమానులు, అనుచరులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని దండుగుల స్వామి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేటర్ సుజాత లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ దండుగుల స్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దండుగుల స్వామి మాట్లాడుతూ %-% "తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని, వడ్డెర సంఘం అభివృద్ధికి, ప్రగతి నగర్ లో మౌలిక వసతుల మెరుగుదల, స్థానిక సమస్యల పరిష్కారానికి తన కృషి చేస్తానని స్పష్టం చేశారు.


# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉద్యోగ కల్పన

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మాచర్ల ఎస్ కే బీ ఆర్ కళాశాలలో ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జిల్లా నైపుణ్యాధికారి జి.తమ్మాజీరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మి కుమారి మంగళవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 12 వ తేదీ లోపు దరఖాస్తు అందచేయాలన్నారు. మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు, పదవతరగతి, ఆపైన చదువుకుని, 15 నుంచి 45 సంవత్సరాల వయసు గల వారు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. కోర్స్ కాల వ్యవధి 2 నెలలని, ట్రైనింగ్ పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని చెప్పారు. వివరాల కొరకు శిక్షణ కార్యక్రమంలో యువత స్కిల్ హబ్ కో- ఆర్డినేటర్ రామావత్ కిరణ్ నాయక్ 7842747682 ని సంప్రదించాలని సూచించారు.

# ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు

# కోళ్లూరు ప్రసన్నఆంజనేయ స్వామిదేవస్థానంలో అభిషేకం



**రాజుపాలెం ,సెప్టెంబర్ 2( లక్ష్యం )**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కోళ్లూరు ప్రసన్నఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారికి అభిషేకం ఆకుపూజా గోత్ర నామాలపై అర్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజుపాలెం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, బీరవల్లిపాయ సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి,టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్, చౌటపాపాయపాలెం సర్పంచ్ కుందూరు పేతురు,టీడీపీ నాయకులు పగడాల శ్రీనివాసరావు,చొక్కా మల్లిఖార్జున రావు, జనసేన నాయకులు సమారి సైదారావు,చిట్టెంశెట్టి గోపి, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నియోజకవర్గ కన్వీనర్ జయరామిరెడ్డి, బీజేపీ నాయకులు.



**నాదెండ్లసెప్టెంబర్ 2(లక్ష్యం న్యూస్)**

మండలం లోని తుబాడు గ్రామంలో " వినాయక చవితి" సందర్భంగా తుబాడు వినాయక చవితి కమిటీ వారి ఆహ్వానం మేరకు హాజరు అయ్యి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటి రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు నాతాని రామ కృష్ణయ్య, గ్రామ విగ్రహ కమిటి పెద్దలు పాల్గొని నారు. తదనంతరం నాతాని రామకృష్ణయ్య భార్య నాతాని కుసుమాంబ ఆరోగ్యం గురించి తెలుసుకొని, జాగ్రత్తలు తెలిపి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు.

# అసిస్ట్, స్కిల్ సోనిక్స్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా




**చిలకలూరిపేట సెప్టెంబర్ 2 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని అసిస్ట్ సంస్థ కార్యాలయంలో, అసిస్ట్ మరియు స్కిల్ సోనిక్స్ సంయుక్తంగా ఒక మెగా జాబ్ మేళాను నిర్వహించాయి. ఈ మేళాకు నిరుద్యోగ యువత నుండి మంచి స్పందన లభించింది.

ఈ జాబ్ మేళాలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, నవత ట్రాన్స్‌పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్, స్కిల్ సోనిక్స్, హెటిరో డ్రగ్స్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని ఉద్యోగార్థులను ఇంటర్వ్యూ చేశాయి. ఈ సందర్భంగా అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ ఎం.విష్ణుప్రియ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో ఉపాధి అవకాశాల అవసరాన్ని, మరియు వాటిని కల్పించడంలో అసిస్ట్ సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 150 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. వారిలో వివిధ కంపెనీల ప్రతినిధులు 73 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అసిస్ట్ సిబ్బంది, కంపెనీల ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. ఈ రకమైన జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎంతగానో తోడ్పడుతున్నాయి.

# కవితపై చర్యలు తప్పవా...

హైదరాబాద్, సెప్టెంబర్ 2, 999

కల్వకుంట్ల కవిత మరోసారి బీఆర్ఎస్ పై బాణం ఎక్కుపెట్టారు. అయితే ఈసారి నేరుగా పేర్లు బయటపెడుతూ విమర్శలు చేయడంతో పార్టీ రాజకీయంగా ఇబ్బందుల్లో పడినట్లయింది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈసారి నేరుగా హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని ఆమె మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు, ముగ్గురు నేతలు కలసి కేసీఆర్ పై కుట్రలకు పాల్పడ్డారని కల్వకుంట్ల కవిత అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్ రావు, సంతోష్ రావుది కీలక పాత్ర అని ఆమె చెప్పారు. వీరిద్దరి వెనక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, వారిని కాపాడుతున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. తాను ఇప్పుడు మాట్లాడితే తన వెనక ఎవరో ఉన్నారంటారని, కానీ ఆ అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువుగా మారారని కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నదీ వారేనని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుడిని చేస్తూ కేసీఆర్ పై సీబీఐ విచారణ చేసిందని, తన కడుపు మండిపోతుందని ఆమె ఆవేదన చెందారు. తన తండ్రికి డబ్బు, తిండిపై ఏనాడూ ఆశ లేదని, కేసీఆర్ పరువు పోతే ఆ బాధ తమకు ఉంటుందని చెప్పుకొచ్చారు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్ రావుది కీలక పాత్ర అని అన్నారు. అందుకే నాడు హరీశ్ రావు ను నాడు నీటిపారుదల శాఖ మంత్రిగా తొలగించారని చెప్పారు. తనను అడ్డుకుంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. హరీశ్ రావు, సంతోష్ రావు వల్లే తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ఈ పరిస్థితి దాపురించిందని ఆమె ఆవేదన చెందారు. కేసీఆర్ ను అడ్డంపెట్టుకుని వీళ్లిద్దరూ భారీగా ఆస్తులు కూడబెట్టారన్న కవిత, వారిద్దరికీ డబ్బులు మాత్రమే కావాలని ఆవేదన చెందారు. అయితే దీనిపై బీఆర్ఎస్ పార్టీ వెంటనే ఎక్స్ లో స్పందించింది. హరీశ్రావును ఆరడుగుల బుల్లెట్ అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పేర్కొంది. కవిత కామెంట్స్ తర్వాత ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు బీఆర్ఎస్ నేతలు బయలుదేరి వెళ్లారు. కేటీఆర్ తో పాటు మధుసూదనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదశ్వర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీఆర్ తో సమావేశమై కవిత వ్యాఖ్యలపై చర్చిస్తున్నారు. కవితపై ఇక చర్యలకు దిగే అవకాశముందని తెలిసింది.

**బావతోనే యుద్ధం**

కవిత చేస్తున్న వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. తాజాగా తన బావ, మాజీ మంత్రి, సొంతపార్టీలో అత్యంత కీలకనేత హరీష్ రావు పైనే తీవ్ర ఆరోపణలు చేసి పొలిటికల్ హీట్ పీక్స్ కు తీసుకెళ్లారు. అంతేకాదు ఎంపీ సంతోష్ పై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కవిత. కాళేశ్వరం నిర్మాణంలో హరీష్ రావు అవినీతికి పా?ల్పడలేదా.. అంటూ విమర్శలు మొదలు పెట్టిన కవిత సంతోష్ ,హరీష్ రావు ఇద్దరూ కలసి తన తండ్రి కేసీఆర్ పై అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేస్తున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు మరో అడుగు ముందుకేసి వీరిద్దరి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ రెచ్చిపోయారు. బీఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్ పార్టీలో కీలక నేతలు, కేసీఆర్ కు అత్యంత సన్నిహితులు. హరీష్ రావు అయితే ఇంక చెప్పక్కర్లేదు. పార్టీలో కేసీఆర్ తరువాత కీలక నిర్ణయాలు తీసుకునేది కేటీఆర్, హరీష్ లే. మరి అంతలా పార్టీకి విధేయతగా ఉండే హరీష్ రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే కాదు, తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ తుఫాన్ కు కారణమైయ్యాయి. కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాజాగా సిబిఐ ఎంక్వైరీకి సిఫార్సు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనిపై మీడి?యా సమావేశం ఏర్పాటు చేసిన కవిత, బిఆర్ ఎస్ కు మద్దతుగా మాట్లడుతారని అంతా అనుకున్నారు. టార్గెట్ కాంగ్రెస్ గా ఆమె ప్రసంగం ఉంటుందని ఊహించారు. కానీ అందరి లెక్కలు తలకిందులైయ్యేలా సొంత పార్టీ బీఆర్ ఎస్ పై , నేరుగా బావ హరీష్ రావులనే విమర్శలతో ఢీ కొట్టింది కవిత.గతంలో బీఆర్ ఎస్ లో నెలకొన్న అసంతృప్తిపై కేసీఆర్ కు కవిత రాసిన లేఖతో మొదలై చిచ్చు, తాజాగా హరీష్ రావు,సంతోష్ పై చేసిన విమర్శలతో అగ్నిపర్వతం బద్దలైనట్లుగా సెగలు పుట్టిస్తోంది. తన తండ్రికి లేఖ, లీక్ తరువాత మీడియాతో మాట్లడిన కవిత బిఆర్ఎస్‌లో తన తండ్రి కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలున్నాయని, ఆ దెయ్యాల వల్ల పార్టీ నష్టపోతోందని గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ తరువా?త అనేకసార్లు నేరుగా పార్టీపై విమర్శలు చేసినప్పటికీ ఒక్క జగదీష్ రెడ్డి ప్రస్తావన తప్ప, బీఆర్ ఎస్ లో ఎవరినీ పేర్లు చెప్పలేదు. నేరుగా పేర్లు ప్రస్తావించి తీవ్ర స్థాయిలో విమర్శించలేదు. తాజాగా కవిత మాట్లడుతూ హరీష్ ,సంతోష్ వారి స్వార్ధం కోసం తన తండ్రిని వాడుకున్నారని, ఇప్పుడు సిబిఐ ఎంక్వైరీ వరకూ పరిస్థితి తీసుకొచ్చారని విరుచుకుపడ్డారు. కవిత తాజాగా విమర్శల నేపథ్యంలో బిఆర్ ఎస్ లో విభేదాలు పీక్స్ చేరుకున్నాయని క్లారిటీ వచ్చినట్లయ్యింది. అంతేకాదు సొంత బావ హరీష్ రావుతో ఇకపై డైరెక్ట్ పొలిటికల్ వా?ర్ కు తాను సిద్దంగా ఉన్నాననే సంకేతాలిచ్చినట్లుగా తెలుస్తోంది. ఈరోజు వరకూ కేటీఆర్ కు కవితకు మధ్య చెడిందని, కేటీఆర్ పై కక్షతోనే ఇలా మాట్లడుతోందనే ఊహాగానాలకు చెక్ పెట్టేలా తెరపైకి హరీష్ పేరు తెచ్చి, నా కక్ష అన్నపై కాదు బావపై అన్నట్లుగా కవిత వ్యాఖ్యలతో ఓ క్లారిటీ వచ్చిందనే టాక్ వినిపిస్తోంది. కవిత వ్యాఖ్యలు తరువాత బీఆర్ ఎస్ లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. కేసీఆర్ పై సిబిఐ ఎంక్వైరీ వేసిన తరువాత బిఆర్ ఎస్ పార్టీ ఉంటే ఎంత , పోతే ఎంత.. అంటూ కవిత అన్న మాటలు ఏకంగా పార్టీనేతల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైనట్లు తెలుస్తోంది. కవిత వర్సెస్ హరీష్ రావు వివాదంలో పార్టీ మద్దతు హరీష్ కే నంటూ బిఆర్ ఎస్ సోషల్ మీడియా పోస్టుల ద్వారా క్లారిటీ ఇస్తోంది. ఇదిలా ఉంటే కాలేశ్వరం పై సిబిఐ అంటూ కాంగ్రెస్ పా?ర్టీ ఇచ్చిన ఊహించని షాక్ లో ఉన్న బిఆర్ ఎస్ నేతలకు అంతకు మించి అన్నట్లుగా తాజాగా కవిత చేసిన విమర్శలపై హరీష్ రావు, సంతోష్ లు ఎలా స్పందిస్తారో చూడాలి.

# హరీష్ కు సోషల్ మీడియా సపోర్ట్

**మెదక్ సెప్టెంబర్ 2, 999**

కాళేశ్వరం అవినీతిపై సిబిఐ ఏం తేల్చనుందో పక్కనపెడితే, ఆ సిబిఐ ప్రభావం ఆదిలోనే బిఆర్ఎస్ పార్టీలో పెను దుమారం రేపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అదే పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై చేసిన విమర్శలతో పార్టీలో ఊహించని పరిణామాలు చకచకా జరిగిపోతున్నాయి.ఇన్నాళు భరించాం, కేసీఆర్ కూతురు కాబట్టే ఊరుకున్నాం. ఇంక చాలు, కవితపై చర్యలు తీసుకోవాల్సిందేనంటూ ఓ వైపు పార్టీ నేతలు అధినేతపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుంటే.. మరోవైపు కవిత విమర్శల తరువాత బిఆర్ ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా మాత్రం కవితను దూరం పెట్టేసింది. హరీష్ రావుపై కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన కొద్దిసేపటికే బీఆర్ ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా చీ లో ఆశక్తికర పోస్ట్ పెట్టింది. హరీష్ రావు నిన్న అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ పై అధికార పార్టీ విమర్శలకు తిప్పికొడుతున్న వీడియో పోస్ట్ చేసింది. ఇది ఆరడుగుల బుల్లెట్ అంటూ హరీష్ రావు ను ఓ రేంజిలో పైకెత్తింది. సింహం సింగిల్ గానే వస్తుందన్నట్లుగా కాళేశ్వరంపై కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని అసెంబ్లీ సాక్షిగా ఆధారాలతో సహా తిప్పికొడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు అంటూ వీడియో పోస్ట్ చేసింది బిఆర్ ఎస్ పార్టీ..బీఆర్ ఎస్ పోస్ట్ చేసిన వీడియోలో హరీష్ రావుకు ఓ రేంజ్ లో ఎలివేట్ చేసారు. కాళేశ్వరం రిపోర్టులో 600 పేజీలకు , ఒక్కొక్క అక్షరానికి నేను సమాధానం చెబుతానంటూ హరీష్ రావు , కాంగ్రెస్ నేతలకు ఇచ్చిన కౌంటర్ డైలాగ్ తో , వరుస పంచ్ లతో ఆ వీడియో ఉంది. ఓవైపు కేసీఆర్ కుమార్తె, ఆపార్టీ ఎమ్మెల్సీ కవిత, హరీష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేసిన కొద్ది సేపటికే హరీష్ ను ఆకాశానికెత్తడంతో ఓ క్లారిటీ ఇచ్చేసింది. ఎవరు ఏమాన్నా.. బిఆర్ ఎస్ మద్దతు హరీష్ రావుకే ఉంటుందని క్లారిటీ ఇచ్చినట్లయింది. బిఆర్ ఎస్ పోస్ట్ క్రింద అంతే స్థాయిలో హరీష్ రావుకు మద్దతుగా బిఆర్ ఎస్ క్యాడర్ కామెంట్స్ చేయడం ఆశక్తిగా మారింది. తెగేదాకా లాగేశారు.. ఇక మిగిలింది యాక్షన్ తీసుకోవడం మాత్రమే. ఆలస్యం వద్దు.. ప్రకటన చేయడం ఖాయమంటూ , కవితపై వేటు తప్పదనే వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో బిఆర్ ఎస్ సోషల్ మీడియా సైతం హరీష్ కు మద్దతు పలకడంతో కవిత ఇకపై అధికారికంగా కూడా ఒంటరే అనే భావన క్యాడర్ లోకి తీసుకెళ్లింది బిఆర్ ఎస్ . ఇదిలా ఉంటే బిఆర్ ఎస్ అధికారిక వాట్సప్ గ్రూపులలో సైతం కవితను అవమానించేలా బిఆర్ ఎస్ పార్టీ వ్యవహరించిందనే వాదనలు వినిపిస్తున్నాయి.సాధారణంగా బిఆర్ ఎస్ నేతలు మీడియాతో మాట్లడిన కామెంట్స్, వీడియోలు బీఆర్ ఎస్ అధికారికి వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేస్తారు. మీడియాకు ఈ గ్రూపుల ద్వారానే సమాచారం ఇస్తారు. తాజాగా బిఆర్ ఎస్ వాట్సప్ గ్రూపులో హరీష్ రావుపై కవిత వ్యాఖ్యలు పోస్ట్ చేయడం , చేసిన కొద్ది సేపటికే డిలీట్ ఆల్ కొట్టడం చకచకా జరిగిపోయాయి. అంతేకాదు కవిత వ్యాఖ్యలు పోస్ట్ చేసిన కవిత పేర్ ను కూడా బిఆర్ ఎస్ వాట్సప్ గ్రూప్ ల నుంచి రిమూవ్ చేసేశారు. ఇలా బిఆర్ ఎస్ మీడియా రెండుగా చీలిపోయింది. కవిత తనకంటూ వేరే కుంపటి పెట్టుకోక తప్పని పరిస్థితిని తీసుకొచ్చేశారు.సోషల్ మీడియాలో దూరం పెడుతున్నారంటే దాదాపు కవితపై వేటుకు సిద్దంగా ఉన్నామనే సంకేతాలు ఇచ్చేశారనే వార్తలకు బలం చేకూరుతోంది. బీఆర్ ఎస్ నుండి కవితను సాగనంపేందుకు ముహుర్తం ఫిక్స్ చేశారనే ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. సొంత పార్టీలో ఉంటూ,పార్టీ ఎమ్మెల్సీగా కొనసాగుతూ .. పార్టీ నేతలనే విమర్శిస్తే ఊరుకుంటుదా అధిష్టానం అనే వాదనలు ఓవైపు. ఇన్నాళ్లు చూసి చూడనట్లు ఉన్నాం కాదా.. ఇప్పుడూ అలాగే లైట్ తీసుకుందామనే సలహాలు మరోవైపు, ఇవన్నీ ఒకెత్తైతే నేరుగా హరీష్ రావుపై తీవ్ర విమర్శల తరువాత కూడా కవితను వెనకేసుకొస్తే హరీష్ రావు గుడ్ బైయ్ చెప్పేస్తారనే భయం మరోవైపు.. ఇలా ఇవ్నీ లెక్కలు వేశాక, అతి త్వరలో కవితపై చర్యలు తీసుకోక తప్పేలా లేదని బల్లగుద్ది మరీ చెబుతున్నారు సొంత పార్టీ నేతలు.

# 21 నుంచి బతుకమ్మ సంబరాలు

**హైదరాబాద్ సెప్టెంబర్ 2, 999**

తెలంగాణలో మహిళలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ బతుకమ్మ. తొమ్మిది రోజులు జరిగే ఈ వేడుకలో ప్రతి రోజు వేర్వేరు పువ్వులతో అలంకరించిన బతుకమ్మను మహిళలు సాంప్రదాయ వేషధారణలో సమర్పిస్తారు. పాటలు, నృత్యాలతో సంతోషాన్ని పంచుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 21న రామప్ప ఆలయంలో ప్రారంభమై.. 30న పరేడ్ లో ముగుస్తాయి. ఇక 'ఫ్లోటింగ్ బతుకమ్మ' కార్యక్రమం, అంతర్జాతీయ అతిథుల భాగస్వామ్యం ద్వారా పండుగను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయనున్నారు. పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కలుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అత్యంత ఆతృతగా ఎదురుచూసే పండుగల్లో బతుకమ్మ ఒకటి. ఇది కేవలం పూలతో చేసే ఆరాధన మాత్రమే కాకుండా.. సాంస్కృతిక ఉత్సవం, సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చే ఒక వేదికగా నిలుస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత బతుకమ్మ వేడుకలకు ప్రభుత్వ ప్రోత్సాహం పెరిగింది. ఇప్పుడు ఈ పండుగను అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించి.. ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది బతుకమ్మ ఉత్సవాలు సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభమై 30 వరకు జరగనున్నాయి. మొదటి రోజు వరంగల్ జిల్లా రామప్ప ఆలయంలో వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. 27వ తేదీన హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ కార్నివాల్ నిర్వహించనున్నారు. 28న పదివేల మంది మహిళలు పాల్గొనే భారీ సంబరాలు జరుగుతాయి. 29న పీపుల్స్ ప్లాజాలో పోటీలు నిర్వహించగా, 30న బతుకమ్మ పరేడ్‌తో ఉత్సవాలు ముగియనున్నాయి. ప్రభుత్వం ఈసారి బతుకమ్మ పండుగను ప్రపంచ దృష్టికి తీసుకెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. హుస్సేన్‌సాగర్‌లో 'ఫ్లోటింగ్ బతుకమ్మ' కార్యక్రమం నిర్వహించి పర్యాటకులను ఆకర్షించనుంది. అంతేకాకుండా అంతర్జాతీయ ప్రముఖులను ఆహ్వానించి వారిని వేడుకల్లో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. విమానయాన సంస్థలతో ఒప్పందాలు కుదుర్చి బతుకమ్మ పండుగ విశేషాలను జాతీయస్థాయిలో ప్రచారం చేయనున్నారు.బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు సాగుతుంది. ప్రతి రోజు ప్రత్యేకంగా వేరువేరు పువ్వులను ఉపయోగించి బతుకమ్మను అలంకరిస్తారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అన్ని వర్గాల మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో చేరి, పాటలు పాడుతూ, చిందులు వేస్తూ ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొంటారు. పూలతో తయారు చేసే ఈ ఆరాధన, ప్రకృతితో మమేకమవుతూ భూదేవికి సమర్పించే ఒక సాంస్కృతిక ప్రతీకగా భావించబడుతుంది.పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాలు రాష్ట్ర సాంస్కృతిక



వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. ఈ వేడుకల ద్వారా తెలంగాణ ప్రత్యేకతను దేశ విదేశాలకు పరిచయం చేస్తామని తెలిపారు. బతుకమ్మతో పాటుగా పర్యాటక ప్రదేశాలకు కూడా విస్తృత ప్రచారం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా.. అలయ్ బలయ్ కార్యక్రమం కూడా దసరా పర్వదినం సందర్భంగా అక్టోబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించారు. ఈ ఉత్సవం ప్రేమ, స్నేహం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్రపతి ప్రశంసించారు. ఇక విద్యార్థులకు బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ విద్యార్థులకు వరుస సెలవులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# నిన్న ఒక్కరోజే 9000 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా.

- రానున్న మరో 5000 మెట్రిక్ టన్నులు
- మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా
- సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు.
- 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు.
- మంత్రి తుమ్మల

హైదరాబాద్ 999

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు



ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రిగారు తెలిపారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

## వైసీసీకి తలనొప్పిగా మారిన

# వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్

గుంటూరు, సెప్టెంబర్ 2, 999

జగన్మోహన్ రెడ్డికి సరికొత్త చిక్కు వచ్చి పడింది. అది ఉపరాష్ట్రపతి అభ్యర్థి విషయంలో. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్డీఏ, ఇండియా కూటమి అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి అనూహ్యంగా ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు తెలిపారు. భారతీయ జనతా పార్టీ అడిగిందో లేదో.. ఆ తరువాత రోజునే మద్దతు ప్రకటించేశారు. ఇలా మద్దతు ప్రకటించిన తరువాత.. మరో అభ్యర్థి మద్దతు కోరే అవకాశం లేదు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి ఫోన్ చేసి మద్దతు కోరారు. అయితే తాము ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చామని జగన్మోహన్ రెడ్డి ముఖం మీదే చెప్పినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించుకుంది. అయితే ఇది ఎంత మాత్రం సీఎం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి సాహసించడం లేదు. ఏ ప్రాతిపదికన జగన్మోహన్ రెడ్డి ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తారు అంటూ.. షర్మిల లాంటి నేతలు కూడా ప్రశ్నించడం ప్రారంభించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాణ సంకటమే.మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో స్తబ్దుగా ఉండిపోయారు రెడ్డి సామాజిక వర్గం నేతలు. 2014, 2019 ఎన్నికలతో పోల్చుకుంటే.. 2024 ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం మనసు మారింది. దానికి కారణం లేకపోలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం



కష్టపడి పని చేస్తే ఆ స్థాయిలో గుర్తింపు దక్కలేదు అన్నది రెడ్డి సామాజిక వర్గం బాధ. సరైన పదవులు ఇవ్వలేదు. ఆర్థికంగా చేయూతనివ్వలేదు. రెడ్డి సామాజిక వర్గంలో ఆ నలుగురు నేతల తప్ప మిగతా వారికి ప్రాధాన్యం లేకుండా పోయింది. వైసిపి రాజకీయాల కోసం తమను తక్కువ చేయడం పై రెడ్డి సామాజిక వర్గంలో ఒక రకమైన అసంతృప్తి వ్యక్తం అయింది. ఆ అసంతృప్తి ఎన్నికల్లో ప్రభావం చూపింది.మరోవైపు తెలంగాణలో సైతం జగన్మోహన్ రెడ్డి అనుసరించిన వైఖరిపై రెడ్డి సామాజిక వర్గం ఆగ్రహంగా ఉంది. రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. అప్పుడే ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కనీస స్థాయిలో కూడా స్పందించలేదు. కనీసం అభినందనలు కూడా తెలపలేదు. సాటి సామాజిక వర్గం నేత తెలంగాణకు సీఎం అయితే జగన్మోహన్ రెడ్డి సహించుకోలేకపోయారన్న అంశం తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గంలోకి వెళ్ళింది. అక్కడ తమ సామాజిక వర్గం అధికారాన్ని చేపడితే.. కనీసం మద్దతు ఇవ్వకపోగా.. కెసిఆర్ కు ఇవ్వడం ఏమిటనే ప్రశ్న వినిపించింది. అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలుస్తుందని సంకేతాలు రావడంతో.. హైదరాబాదులో సెటిల్ అయినా ఏపీ రెడ్డి సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది. కానీ రేవంత్ గెలిచాక ఆయన విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రెడ్డి సామాజిక వర్గానికి ఎంత మాత్రం నచ్చలేదు. ఆ ప్రభావం 2024 ఎన్నికలపై పడింది. అంతకుముందు ఎన్నికలకు మాదిరిగా జగన్ కు అండగా నిలవలేదు రెడ్డి సామాజిక వర్గం.తెలంగాణకు చెందిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డినిఇండియా కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఈ ప్రతిపాదన చేసింది మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. కానీ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగలేదు. ఇండియా కూటమిగాను ప్రకటించనూ లేదు. కేవలం ఇండిపెండెంట్ గానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అటువంటి వ్యక్తి నేరుగా ఫోన్ చేసి మద్దతు కోరితే.. చేయలేమని జగన్ తేల్చి చెప్పడం విశేషం. దీనిపై రెడ్డి సామాజిక వర్గం ఆగ్రహంగా ఉంది. అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెట్టినట్లు అయింది. చూడాలి ముమ్ముందు పరిణామాలు ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో..

# రెండు పడవల పై జగన్ కాళ్లు

విజయవాడ, సెప్టెంబర్ 2, 999

ఎప్పటికయ్యేది ప్రస్తుతమో.."ఈ సామెతను రాజకీయ నాయకులు నిత్యం పాటిస్తూనే ఉంటారు. పైకి విలువలు.. ఇంకా ఏవేవో పాఠాలు చెబుతారు గాని.. వాళ్ల వరకు వచ్చేసరికి అవన్నీ ఏవి పట్టించుకోరు. జస్ట్ కార్యకర్తల్లో ఆగ్రహాన్ని పెంచడానికి.. సోషల్ మీడియాలో యుద్ధాలు చేసుకోవడానికి తప్ప నాయకుల మాటలు మిగతా విషయాల్లో ఎప్పుడూ ఒక స్టాండ్ మీద ఉండవు. అలా ఉంటే మనదేశంలో రాజకీయాలు ఇలా ఎందుకుంటాయి.. ఇక రాష్ట్రాల్లో అయితే మరి ఘోరం. ప్రాంతీయ పార్టీల్లో అయితే మరింత అధ్వానం. ఇప్పుడు ఈ చర్చ ఎందుకంటే.. ఆగండాగండి అక్కడికే వస్తున్నాం.ప్రస్తుతం మన దేశంలో ఉపరాష్ట్రపతి స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి కదా.. ఎన్డీఏ కూటమి అభ్యర్థిని నిలబెట్టింది. పోటీగా ఇండియా కూటమి కూడా కేంద్రీకృత న్యాయ వ్యవస్థలో కీలకంగా పనిచేసిన వ్యక్తిని బరిలో ఉంచింది.. రెండు పార్టీల మధ్య పోటీ హోరాహోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమి అంత సులువుగా ఉపరాష్ట్రపతి పదవిని ఎన్డీఏ కూటమికి ఇచ్చేలాగా కనిపించడం లేదు. రాహుల్ గాంధీ బీహార్ లో బిజీగా ఉన్నప్పటికీ ఉపరాష్ట్రపతి వ్యవహారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పైగా హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో అధికారంలో ఉండడంతో గెలుపు మీద ఇండియా కూటమి ఆశలు పెట్టుకుంది. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలు పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, జమ్ము కాశ్మీర్, ఇంకా కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయి . అలాంటప్పుడు గట్టి పోటీ ఇవ్వాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలోని భాగస్వామ్య పార్టీల కూటమి భావిస్తోంది.ఎన్డీఏ కూటమి ఏ అవకాశాన్ని కూడా ఇండియా కూటమికి ఇవ్వద్దు అన్నట్టుగా వ్యవహరిస్తోంది. ఇందులో బాగానే నేరుగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి రంగంలోకి దిగి మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. ప్రతిపక్ష నేతలతో మాట్లాడుతున్నారు. ఏపీలో అధికారంలో లేకపోయినప్పటికీ రాజ్యసభలో వైసిపికి చెప్పుకోదగిన స్థాయిలోనే ఓట్లు ఉన్నాయి. పార్లమెంటు స్థానాలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ వేసే ఓట్లు కీలకంగా ఉండబోతున్నాయి. అందువల్లే జగన్ ను ఎన్డీఏ నేతలు సంప్రదించినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఇదే విషయాన్ని జగన్ అధికారికంగా ప్రకటించారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి జగన్ కు ఫోన్ చేశారు. దానికి ఆయన ఎన్డీఏ నేతలు తమతో మాట్లాడారని.. వారికి మాట కూడా ఇచ్చానని.. ఇలాంటప్పుడు మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్ట చేసినట్టు జగన్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని వైసిపి అధికారిక సోషల్ మీడియా ప్రకటించింది.. అంతేకాదు ఇక్కడ జగన్ ను సర్వ పరిత్యాగి గా ప్రకటించింది. "జగన్ కు వ్యక్తిగతంగా సుదర్శన్ అంటే చాలా గౌరవం. న్యాయ వ్యవస్థ ద్వారా సుదర్శన్ రెడ్డి ప్రజలకు అపరమైన సేవలు అందించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వలేకపోతున్నందుకు అన్యదా భావించవద్దని జగన్ బాధపడుతున్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్యస్ఫూర్తి ని కాపాడేందుకు సుదర్శన్ రెడ్డి విశేష కృషి చేశారు. అయితే ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా ఆయనకు మద్దతు ఇవ్వకపోవడం పట్ల జగన్ బాధపడుతున్నారని" వైసిపి అధికారిక సోషల్ మీడియా సన్నాయి నొక్కులు నొక్కింది.ప్రజాస్వామ్య పరిరక్షణకు.. ప్రజల సమస్యల పరిష్కారానికి సుదర్శన్ రెడ్డి కృషి చేశారని జగన్ చెబుతున్నప్పుడు.. కచ్చితంగా ఆయనకు మద్దతు ఇవ్వచ్చు కదా.. ముందుగానే ఎన్ డి ఏ నాయకులు సంప్రదింపులు జరిపారని చెబుతున్న జగన్.. ఇదే విషయాన్ని ఎందుకు బయటకు చెప్పలేదు. సుదర్శన్ రెడ్డి ఫోన్ చేసిన విషయాన్ని గొప్పగా చెప్పుకున్న జగన్.. ఎన్డీఏ నేతలు తనతో మాట్లాడిన మాటలను మాత్రం చెప్పలేకపోయారు. దీనిని బట్టి మద్దతు ఇస్తానని ముందుగానే జగన్ క్యాంప్ నుంచి సంకేతాలు వెళ్లాయని.. దానికి ఎన్ డి ఏ నేతలు కూడా సుముఖత వ్యక్తం చేశారని.. పైగా కేసుల భయం కూడా ఉంది కాబట్టి.. తప్పనిసరి పరిస్థితుల్లో జగన్ ఎన్ డి ఏ అభ్యర్థికి జై కొట్టారని టిడిపి నేతలు అంటున్నారు. ఒకవేళ ఇండియా కూటమి అభ్యర్థికి గనుక జగన్ మద్దతు ఇస్తే పరిస్థితి మరో విధంగా ఉండేదని.. ఈ పరిస్థితిని గమనించి జగన్ ఎన్ డి ఏ కు ప్లేట్ ఫిరాయించారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. తను జైలుకు వెళ్లకుండా ఉండడానికి రెండు పడవల ప్రయాణం చేస్తున్నారని టిడిపి నేతలు దుయ్యబడుతున్నారు.

# రేవంత్ మాస్టర్ ప్లాన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, 999**

రాజకీయాల్లో వ్యూహాత్మక నిర్ణయాలే కీలకం. రాజకీయ ప్రత్యర్థుల్ని కట్టడి చేసేందుకు చేతికి వచ్చే ఆయుధాలను ఎవరూ పక్క పార్టీలకు ఇవ్వరు. అందుకే చాలా కేసుల్లో దమ్ముంటే విచారణ సీబీఐకి ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తూ ఉంటాయి. ఎందుకు ఆ కేసులను సీబీఐ తీసుకుని కోల్డ్ స్టోరేజీలో పడేయడానికా అన్న కౌంటర్లు వస్తూంటాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ ఇదే రాజకీయం జరిగింది. అలాంటి రాజకీయం ప్రారంభం కాక ముందే కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తూ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నారు. సీబీఐ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయని.. వారు ఏం చెబితే ఆ దర్యాప్తు అవి చేస్తాయనేది కాంగ్రెస్ పార్టీ విధానం. రాహుల్ సహా ఎంతో మంది అలాంటి విమర్శలు చేశారు. అయితే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అత్యంత తీవ్ర కేసుగా పరిగణిస్తున్న కాళేశ్వరంను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. కాళేశ్వరంలో తీవ్రమైన అవినీతి ఉందని లక్ష కోట్ల స్కాం అని చెబుతున్న కాంగ్రెస్ ఇందులో కీలకమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. కానీ అ అవకాశాన్ని వదులుకుంది. బీజేపీ గుప్పిట్లో పెట్టేందుకు సిద్ధమయింది. రేవంత్ రెడ్డి రాజకీయాలను ఎవరూ తక్కువ అంచనా వేయలేరు. తెలంగాణలో ముఖాముఖి పోటీ ఉంటేనే కాంగ్రెస్ కు మేలు అని ఆయన భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నరా?. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టులో నేరుగా కేసీఆరే తప్పు చేశారని వచ్చింది. ఇప్పుడు సీబీఐ విచారణ చేస్తే మొదటగా కేసీఆరే ఇబ్బంది పడతారు. తమ చేతికి మట్టి అంటకుండా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేశారన్న అభిప్రాయాన్ని కొంత మంది వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రెండు రకాలుగా ప్రయోజనాలు కల్పించనుంది. కేసీఆర్ ను జైలుకు పంపాలన్నది ఆయన పొలిటికల్ టార్గెట్లలో ఒకటి. కానీ ఆయన నేరుగా చర్యలు తీసుకోలేరు. ఏ కేసులో అరెస్టు చేసిన అది రాజకీయ కక్ష సాధింపుగా ప్రజల్లోకి వెళ్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ప్లస్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీకి మైనస్ అవుతుంది.అదే బీజేపీకి చాయిస్ ఇవ్వడం వల్ల .. చర్యలు తీసుకుంటే తనత టార్గెట్ ?చ్ అయినట్లుగా అవుతుంది. ఒక వేళ బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోకపోతే.. అది కూడా రేవంత్ రెడ్డికి అడ్వాంటేజ్ అయ్యే అవకాశం ఉంది. ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని..తాము సీబీఐకి ఇచ్చినా పట్టించుకోవడం లేదని.. ఆరోపించవచ్చు. అప్పుడు ఆ రెండు పార్టీలని ఒకే గాటన కట్టి.. తమ రాజకీయ ప్రయోజలను కాపాడుకోవచ్చు. రేవంత్ రెడ్డి బహుముఖ వ్యూహంతోనే ఈ విషయాన్ని సీబీఐకి సిఫారసు చేశారని అర్థమవుతుంది. సీబీఐ విచారణ ప్రారంభమైన తర్వాతే చాలా అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరో వైపు కాళేశ్వరం' కేసును సీబీఐకి అప్పగిస్తూ కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రెండు రోజుల పాటు ఆందోళనలకి దిగాలని పిలుపునిచ్చారు. దీనిపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో స్పెషల్ టెలి కాన్ఫరెన్స్ కూడా నిర్వహించికి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి.. నదీ జలాలను ఆంధ్రాకు తరలించాలని రేవంత్ కుట్రలు చేస్తున్నారని, ఇదంతా బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రని, దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని అన్నారు. నిన్నటి దాకా సీబీఐకి వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చారని.. దాని వెనకున్న శక్తులు, వాటి ఉద్దేశం ఏంటో ప్రజలకి తెలియజెప్పాలని పార్టీ శ్రేణులకి నిర్దేశించారు. కేసులు, అరెస్ట్‌లు బీఆర్ఎస్‌కి కొత్త కాదని.. న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకంతో ఎంతటి ఆరోపణలనైనా ఎదుర్కొంటామని కేటీఆర్ అన్నారు. ఇక కేటీఆరే స్వయంగా పిలుపునివ్వడంతో మండల, జిల్లా స్థాయిలో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాలు, రాస్తారోకాలు, బైక్ ర్యాలీలు చేయడం మొదలుపెట్టారు. ఇదిలా ఉంటే కేటీఆర్ ఇదే విషయంపై చేసిన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ.. 'రాహుల్ గాంధీ, మీకు మీ సీఎం ఏం చేస్తున్నారో తెలుసా? కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారు. ఏ సీబీఐనైతే బీజేపీ 'ప్రతిపక్షాల నిర్మూలన సెల్' అన్నారో అదే సీబీఐకి అప్పగించారు. అయితే ఎలాంటి కుట్రలు చేసినా న్యాయపరంగా, రాజకీయంగా పోరాడుతూనే ఉంటాం. న్యాయవ్యవస్థపై, ప్రజలపై మాకు పూర్తి నమ్మకం ఉంది' అని కేటీఆర్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. అలాగే ఈ ట్వీట్‌కి రాహుల్ గాంధ 2024లో రాహుల్ గాంధీ చేసిన ట్వీట్ స్క్రీన్ షాట్‌ని కూడా ట్యాగ్ చేశారు.

# స్మార్ట్ కిచెన్ ప్రారంభించిన మంత్రి లోకేష్

కడప 999

దేశంలోనే తొలిసారిగా కడపజిల్లా సికె దిన్నె ఎంపీపీ హైస్కూలులో అడ్వాన్స్ స్మార్ట్ కిచెన్ ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు.సికె దిన్నె స్మార్ట్ కిచెన్ నుంచి 1787 మంది విద్యార్థులకు భోజనం తయారీ, పంపిణీ చేస్తారు. కమలాపురం నియోజక వర్గంలో 2, జమ్మలమడుగు 2, కడపకు చెందిన ఒక స్మార్ట్ కిచెన్ ను వర్చువల్ గా మంత్రి లోకేష్ ప్రారంభించారు.మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఈ 5 స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలల్లోని 10,323 మందికి శుచికరమైన భోజనం తయారీ, ప్రత్యేక వాహనాల ద్వారా పంపిణీ జరుగనుంది. డిసెంబర్ నాటికి జిల్లా వ్యాప్తంగా 11 మండలాల్లో 33అడ్వాన్స్ స్మార్ట్ కిచెన్ ప్రారంభిస్తాం. కడపజిల్లాలో 33 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు రుచి, శుచితో కూడిన భోజనం అందిస్తామని అన్నారు.

## కోత ముక్క ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**యడ్లపాడు సెప్టెంబర్ 2 (లక్ష్యం న్యూస్):** మండల పరిధిలోని కోట గ్రామంలో కోత ముక్క ఆట నిర్వహిస్తున్నరని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఎస్ ఐ టి.శివరామకృష్ణ ఆధ్వర్యంలో కోత ముక్క ఆడుతున్న స్థావరంపై దాడి నిర్వహించరు. ఎస్ ఐ టి శివరామకృష్ణ మాట్లాడుతూ ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుండి రూ. 650/- నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతుంది అని ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా ఇలాంటి అక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఎస్ ఐ టి శివరామకృష్ణ అన్నారు. ఈ దాడిలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజుసందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ








**చిలకలూరిపేట సెప్టెంబర్ 2 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు జనసేనని కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చిలకలూరిపేట జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించరు.బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం నందు పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో ఆకుపూజ కార్యక్రమం నిర్వహించిఅనంతరం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించరు.పాటి మీద ఉన్నటువంటి బాపూజీ వృద్ధాశ్రమంలో అన్నదానం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.అనంతరం నరసరావుపేట సెంటర్ నందు, బ్యాంక్ కాలనీలో గల ప్రశాంతి వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గణపవరం గ్రామంలో గల తులసి వనం వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి పెద్దలు చేత కేక్ కటింగ్ నిర్వహించారు. 19వ వార్డ్ లోని ఉర్దూ పాఠశాల నందు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించరు.ఈ సందర్భంగా తోట రాజ రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పదవిని చేపట్టి బాధ్యతగా వ్యవస్థల పట్ల జవాబుదారీతనంతో భవిష్యత్ తరాల కోసం బాటలు వేస్తున్న ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. దశబ్ద కాలంగా ప్రజా పోరాటాలు చేసి రాష్ట్ర ప్రజల మన్నలను పొంది ఎన్డీఏ కూటమిని ఏర్పాటు చేసి 164 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బాబూజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం కోసం గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి గొప్ప నాయకులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకొని గత 25 సంవత్సరాలుగా చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నామని అన్నారు.పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆరోగ్య%శ్% తో ప్రజా శ్రేయస్సుకోసం , రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయాలని, రాజకీయాలలో ఉన్నతమైన శిఖరాలను అవరోదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ సుభాని, మండల నాయకులు పటాన్ ఖాదర్ బాషా, మేకల రామారావు, దదదాసుల శరత్, పాపన హనుమంతరావు, పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హాసన్, ఆముదాల లీలా కిషోర్, పవన్ కళ్యాణ్ ఫాన్స్ ప్రెసిడెంట్ కరీముల్లా, తోట నాగ వేణు, కూరపాటి శివశంకర్, సాంబ, శ్రీను, కరిముల్లా, ప్రసాద్, వీర మహిళలు పెద్దింటి సుమలత, లక్ష్మీ ప్రసన్న, గోలి నీరజ, పరమేశ్వరి, సరళ, శ్రావణి, సుష్మ మరియు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా గణపతి అలంకరణలో గణనాథుడు



**మాచర్ల : సెప్టెంబర్ 02 మంగళవారం (లక్ష్యం న్యూస్)**

స్థానిక ఓల్డ్ టౌన్ లోని చిన్న రామాలయం వీధిలో సీతారామ గణేష్ సేవ కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడు కు ప్రతిరోజు ప్రత్యేకంగా అలంకరిస్తూ. 7వ రోజు మంగళవారం ఘన నాథుడు నకు విద్యా గణపతిగా అలంకరించారు. విద్యాగణపతి ను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు కమిటీ నిర్వాహకులు ప్రసాదాలు అందజేశారు. అనంతరం డాన్స్ బేబీ డాన్స్ పోటీలు నిర్వహించారు పోటా పోటీగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, బత్తినపాటి వాసవి దత్, నాగరాజు, భార్గవ, చంద్రపట్లసాయి, లక్ష్మణ కుమార్, పులకా సాయి, ఓరుగంటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు శక్తి యాప్ పై అవగాహన ఉండాలి

### శక్తి బృందం ఎస్సై హరిబాబు



**చీరాల సెప్టెంబర్ 2 ( లక్ష్యం న్యూస్)**


విద్యార్థిని విద్యార్థులు శక్తి యాప్ పట్ల అవగాహన కలిగి ఉండాలని శక్తి బృందం ఎస్ఐ హరిబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రూరల్ మండలం ఈపురుపాలెం రైల్వే స్టేషన్ సమీపంలోని తేజ పాఠశాల నందు స్థానిక సబ్ డివిజన్ శక్తి బృందం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు స్థానిక డి.ఎస్.పి మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ శక్తి బృందం మరియు ఈపురుపాలెం ఎస్సై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కానిస్టేబుల్ కే సుబ్బారావు, సునీత, ధనలక్ష్మి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈపురుపాలెం ఎస్సై శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా లో ఫేస్బుక్లో ఇంస్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 మీకు సమస్య వచ్చినప్పుడు ఈ నంబర్లకు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, ఈనాటి కార్యక్రమంలో శక్తిటీం బృందం తో పాటు, తేజ స్కూల్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పోస్టుల్లో మాయాజాలం




**నరసరావుపేట టౌన్ సెప్టెంబర్ 02 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేటలో సిపిఐ ఆఫీసులో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువాది సుబ్బారావు మాట్లాడుతూ డీఎస్సీ పోస్టుల్లో మాయాజాలం రిజర్వేషన్ కోటాలో కోత కోసిన కూటమి సర్కార్ ర్యాంకు వచ్చిన కాల్ లెటర్లు రాకపోవడంతో పరిశోధించి ప్రభుత్వం లెక్కలు బయటపెట్టిన డీఎస్సీ కుత్రాళ్ళు మెరుపు వేగంతో పోరాటానికి రంగంలోకి దిగాలని డీఎస్సీ నియామకంలో మెరిట్ సాధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరి నుంచి రిజర్వేషన్ కోటాలోకి మార్చడం రాజ్యాంగం విరుద్ధమని విస్తృత విధానం అలాగే జీవో నెంబర్ 77 ప్రకారం రిజర్వేషన్లు వర్టికల్ పద్ధతిలో అమలు చేయాలని స్పష్టం చేసిందని మెరిట్ సాధించిన అభ్యర్థులను ఎల్లప్పుడూ ఓపెన్ కేటగిరీలో ఉందని గుర్తు చేశారు, కానీ ప్రభుత్వం చీకటి పద్ధతిలో రోస్టర్ లోకి నెట్టడం వలన నిజమైన అభ్యర్థులు అనర్హులుగా మారి వందలాది రిజర్వుడు పోస్టులు తగ్గిపోయాయి ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రిజర్వేషన్ కోటాలో ఉన్న పోస్టులను ఎస్సీ ఎస్టీ బీసీ పోస్టులను ఎస్సీలకే కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి వైదన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన మక్కెన సుబ్బారావును సన్మానించిన అధికారులు



**నాదెండ్ల సెప్టెంబర్ 2 (లక్ష్యం న్యూస్)**
మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ గత ఆదివారం పదవీ విరమణ పొందిన మక్కెన సుబ్బారావు కు గ్రామంలోని కల్యాణ మండపంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్. చంద్రశేఖర్, ఎంపీపీ తలతోటి రాణి, ఎంపీడీవో స్వరూప రాణి, చిలకలూరిపేట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో కృష్ణా రెడ్డి, నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, గ్రామ సర్పంచి మొగిలి నాగలక్ష్మి, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కైలాసగిరిలో పొడవైన గాజు వంతెన...



**విశాఖపట్టణం,సెప్టెంబర్ 2, 999**
ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన ఏపీలో ఏర్పాటువుతోంది. విశాఖపట్నం సిగలో మరో మణిహారంలా కైలాసగిరి వద్ద గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుంది. త్వరలోనే ఈ గాజు వంతెన పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. 50 మీటర్ల పొడవుతో ఉండే ఈ వంతెనపై తిరుగుతూ ప్రకృతి ప్రేమికులు సాగర తీరం అందాలను వీక్షించవచ్చు.పర్యాటక రంగం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. హోమ్‌స్టేలు, ఎయిర్‌డ్రోమ్స్ వంటి వినూత్న ఆలోచనలు చేస్తోంది. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరంగా ఉన్న సముద్ర తీరాన్ని పర్యాటక రంగం అభివృద్ధికి ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. తీర ప్రాంతాలను టూరిస్ట్ స్పాట్‌లుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉంది. ఈ నేపథ్యంలోనే సముద్ర తీర ప్రాంతం వెంబడి పర్యాటక పరంగా అనే అభివృద్ధి పనులు చేపడుతున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఏంటంటే ఠక్కున చెప్పేమాట .. విశాఖపట్నం. అలల జోరు.. సాగర హోరుతో సాగర తీరం విశాఖ పర్యాటకులను కట్టిపడేస్తూ ఉంటుంది. అలాంటి విశాఖపట్నం సిగలో త్వరలోనే మరో మణిహారం చేరనుందిభారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెన విశాఖపట్నంలో నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం కూడా పూర్తైంది. రెండు నుంచి మూడు వారాల్లో ఈ గ్లాస్ బ్రిడ్జిని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. విశాఖలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా.. దేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనను కైలాసగిరి వద్ద నిర్మిస్తున్నారు. కైలాసగిరి వద్ద టైటానిక్ వ్యూపాయింట్‌కు సమీపంలో 50 మీటర్ల పొడవుతో ఈ గ్లాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రకృతి సౌందర్యం, సముద్రపు అందాలను ఆకాశం నుంచి వీక్షించేలా.. ప్రకృతి ప్రేమికులకు, సాహస ప్రియులకు, ఈ గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి మరిచిపోలేని, మరపురాని అనుభవాన్ని అందించనుంది.మరోవైపు కైలాసగిరి గాజు వంతెన నిర్మాణాన్ని 2024లో ప్రారంభించారు. ఇందుకోసం సుమారుగా ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా. ఈ వంతెన అందుబాటులోకి వస్తే మన దేశంలోని అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనగా రికార్డులకు ఎక్కుతుంది.ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ గాజు వంతెనను నిర్మిస్తున్నారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ)తో పాటు కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇందులో పాలుపంచుకున్నాయి. ఈ గాజు వంతెనపై ఒకేసారి 40 మంది వరకూ నిల్చుని ప్రకృతి అందాలు ఆస్వాదించేలా నిర్మిస్తున్నారు.మనదేశంలో అత్యంత పొడవైన గాజు వంతెనగా ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి ఉంది. దీని పొడవు 40 మీటర్లు. అయితే కైలాసగిరి స్కైవాక్ వంతెన అందుబాటులోకి వస్తే.. విశాఖపట్నం గాజు వంతెన ఆ రికార్డులను బద్ధలు కొట్టనుంది. దేశంలోనే పొడవైన గాజు వంతెనగా నిలుస్తుంది.

# 7న గ్రహణం...ఆలయాల మూసివేత

**తిరుమల, సెప్టెంబర్ 2, 999**
ఈ నెలలో రెండవ చివరి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారత దేశంలో కనిపించనున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రహణ సూతక కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సెప్టెంబర్ 7, 2025న చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుందని టీటీడీ ప్రకటించింది. ఆలయ పరిపాలన ప్రకారం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీవారి ఆలయం మునిసివేయనున్నారు. చంద్ర గ్రహణం వీడి ఆలయాన్ని సంప్రదాయం ప్రకారం శుద్ధి కర్మలను చేసిన తర్వాత సెప్టెంబర్ 8, 2025న తెల్లవారుజామున 3:00 గంటలకు తిరిగి తెరవనున్నట్లు ప్రకటించారు.హిందూ సంప్రదాయాల ప్రకారం సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు మూసివేస్తారు. ఎందుకంటే గ్రహణ సమయం పూజలు నిర్వహించడానికి అశుభకరమైనదిగా భావిస్తారు. భారతదేశంలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంలో ఒకటైన తిరుమల తిరుపతి ఆలయం ఈ ఆచారాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఈ కాలంలో ఆలయంలో శ్రీవారి దర్శనం, అన్ని



రకాల సేవలు నిలిపివేయబడతాయి. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత? ఆలయ పూజారులు పుణ్యహవచనం (శుభ్రపరిచే ఆచారాలు), ఇతర వేద ఆచారాలను నిర్వహించి భక్తుల కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం తర్వాత శుద్ధి కర్మలు పూర్తయిన వెంటనే ఆలయంలో అన్ని సాధారణ సేవలు, దర్శనాలు తిరిగి ప్రారంభమవుతాయి.తిరుమల ఆలయం ముసి వేయనున్న నేపథ్యంలో ఈ సమయంలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసుకున్న వేలాది మంది భక్తులపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. సవరించిన సమయాలకు అనుగుణంగా యాత్రికులు తమ దర్శనాలను తిరిగి షెడ్యూల్ చేసుకోవాలని, అందుకోసం అధికారిక వెబ్ ని సందర్శించి ఆలయ దర్శన సమయం గురించి సమాచారం తెలుసుకోవాలని అధికారులు కోరారు. సెప్టెంబర్ 8 తెల్లవారుజామున భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న టీటీడీ సిబ్బంది అందుకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతుందని ఆలయ అధికారులు చెప్పారు,తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రపంచంలోనే అత్యధికంగా భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఉంది. ప్రతి నెలా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. గ్రహణ సమయంలో తాత్కాలికంగా ఆలయం మూసివేయడం వలన అసౌకర్యం కలిగినప్పటికీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడటానికి ఈ చర్యలు చాలా కీలకమని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 7 వ తేదీ 2025 చంద్రగ్రహణం భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా అనేక ఇతర దేవాలయాలు కూడా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేస్తారు.

# సొంతంగా నేతలను ఎన్నుకొనే ప్రయత్నం

విజయవాడ, సెప్టెంబర్ 2, 999
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మరోసారి అధికారంలోకి వస్తామని భావిస్తున్నారు. ఆయనకు జిల్లాల పర్యటనలో వచ్చి స్పందన చూసి మరోసారి అధికారం తనదేనని భావిస్తున్నారు. ఈసారి సర్వేలను నమ్ముకున్నట్లు కనిపించడం లేదు. సర్వేలు, ఐప్యాక్ వంటి సంస్థల వంటి వాటిని నమ్ముకుని నట్టేట మునిగామని జగన్ బలంగా విశ్వసిస్తున్నారు. అందుకే సొంతంగా తానే జగన్ నియోజకవర్గాల నేతలను ఎంపిక చేసే విషయంపై దృష్టిపెట్టారు. అయితే జగన్ పై కోటరీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఇప్పటికీ పార్టీలో విమర్శలు వినిపిస్తున్నాయి. జగన్ ఓటమి తర్వాత కూడా కోటరీ నుంచి బయట పడలేకపోతున్నారని కొందరు నేతలు బాహాటంగానే చెబుతున్నారు. కోటరీని వదిలి వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు అనుగుణంగా నియోజకవర్గాలకు నాయకత్వాలను ఎంపిక చేయాలని కోరుతున్నారు.ముందుగా కార్యకర్తల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని కూడా అనేక మంది నేతలు కోరుతున్నారు. నేతలు చాలా మంది ఓటమి



తర్వాత ఏడాది నుంచి నియోజకవర్గాల్లో ఉండటం లేదు. కార్యకర్తలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. దీంతో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన నాయకులపై కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ తమను పట్టించుకోని నేతలు, ఓటమి తర్వాత కూడా తమకు అందుబాటులో ఉండటం లేదని క్యాడర్ అనేక నియోజకవర్గాల్లో అసంతృప్తిగా ఉంది. అయితే కూటమి పార్టీలను వ్యతిరేకిస్తూ, జగన్ పై అభిమానంతోనే ఇంకా జెండా పట్టుకుని ఉన్నామని, స్థానిక నేతలను చూసి కాదని సోషల్ మీడియాలో వారు పోస్టులు పెడుతున్నారు. వైఎస్ జగన్ కూడా నేతలను దగ్గరకు తీసుకుంటే కార్యకర్తలు దూరమయ్యే అవకాశాలున్నాయి. ఎందుకంటే స్థానిక నాయకత్వంపై క్యాడర్ కు నమ్మకం లేకపోగా బాగా అసంతృప్తి ఉంది. కోటరీ మాత్రం గత ఎన్నికల్లో పోటీ చేసిన వారినే ఇన్ ఛార్జులుగా నియమించాలని, వారికే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని వత్తిడి తెస్తే మళ్లీ మోసం వస్తుందన్న కామెంట్స్ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం జగన్ చేయాల్సింది కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటుచేయడం. వారిని సముదాయించడం. తిరిగి వారిని ఉత్తేజపర్చడం. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా ఒకింత యాక్టివ్ అయింది. అయితే క్యాడర్ మరింతగా పార్టీ కోసం పనిచేయాలంటే జగన్ నేతలతో కాదు.. క్యాడర్ తో మమేకం కావాలని అంటున్నారు. మరి జగన్ ఈ దిశగా ఆలోచన చేస్తారా? లేదా? అన్నది చూడాలి.

# పవన్ జాతీయ ఆలోచనలు..

## సోషల్ మీడియాలో సెటైర్లు

**కాకినాడ, సెప్టెంబర్ 2, 999**
జనసేన పార్టీ జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించి పవన్ కల్యాణ్ మరో బీఆర్ఎస్ గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లే ఉంది. కేసీఆర్ కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చి తర్వాత అత్యాశతో జాతీయ పార్టీగా మార్చారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్రసమితిగా పేరు మార్చి 2023 ఎన్నికల్లో చేతులు కాల్చుకున్నారు. జనం ఓడించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కూడా ముందు ఆంధ్రప్రదేశ్ లో పార్టీని విస్తరణపై దృష్టి పెట్టాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ కూడా తాను జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అసలు కొన్ని జిల్లాల్లో పార్టీకే దిక్కులేని పరిస్థితుల్లో జాతీయ పార్టీగా ఎలా మారుతుందని ప్రశ్నిస్తున్నారు. పవన్ కల్యాణ్ జనంలోకి పెద్దగా వెళ్లలేరు. ఆయనకు అభిమానుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆయన మిగిలిన రాజకీయ పార్టీల అగ్రనేతల తరహాల్లో రోడ్ షోలు, ప్రజల్లోకి వెళ్లడం వంటివి చేయలేరు. ఆయనను తాకాలని ఫ్యాన్స్ తపించిపోతుంటారు. గతంలోనూ అనేక సమయంలో పవన్ కల్యాణ్ జనంలోకి వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగాయి. ఒక సమయంలో ఆయనను కూడా అభిమాని నెట్టివేయడంతో కారుపై నిల్చున్న పవన్ కల్యాణ్ పడిపోయారు. ఇలాంటి ఘటనల తర్వాత ఆయన ఇంటర్నల్ మీటింగ్ లు, బహిరంగ సభలకు మాత్రమే పరిమితమయ్యారు. దీంతో పాటు ఆయన ఎక్కువగా పర్యటనలు చేయడానికి కూడా సుముఖత చూపరు. అవసరమైన సమయంలో తప్పించి జనంలోకి రారన్న విమర్శలు పవన్ కల్యాణ్ పై ఉన్నాయి. 2014లో జనసేన పార్టీ పెట్టిన తర్వాత 2019 ఎన్నికల్లో తొలిసారి కమ్యునిస్టులు, బీఎస్పీలతో కలసి పోటీ చేసి సింగిల్ స్థానం కూడా సాధించలేకపోయారు. అయితే 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడటంతో 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో గెలిచి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పోలిస్తే ఆయన ప్రజలలోకి వెళ్లడం తక్కువ సార్లే అని చెప్పాలి. గెలిచిన ఏడాది తర్వాత విశాఖలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ గెలిచిన నియోజకవర్గాల్లోనే అయన పర్యటించలేదు.ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జనసేన కు బూత్ లెవెల్ కమిటీలు లేవు. ఈ పరిస్థితుల్లో పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పడంపై పలువురు సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేస్తున్నారు.మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడులో తమను కోరుకుంటున్నారని, తనను అభిమానించే వారేనని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. తనకు సిద్ధాంతాలను ఉన్నాయని వాటి ప్రకారమే తాను జనసేన పార్టీని జాతీయ పార్టీగా మలుస్తానని ఆత్మవిశ్వాసంతో పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అయితే అక్కడ పార్టీలను కాదని మీకు అండగా నిలిచే అవకాశం లేదన్నది కూడా వాస్తవం. అయితే ముందు పొరుగున ఉన్న తెలంగాణలో కనీసం పోటీ చేయలేని పరిస్థితుల్లో ఉండి, అభిమానులు, కులానికి సంబంధించిన వాళ్లు అత్యధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లోనే సొంతంగా ఎదగలేని, పోటీ చేసినా గెలవలేని పరిస్థితుల్లో ఉన్న పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పి చేతులు కాల్చుకోవడమేనని అంటున్నారు. ముందు ఆంధ్రప్రదేశ్ లో జనసేను బలోపేతం చేయాలని పార్టీ నేతలే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. అత్యాశకు, అనవసర రాద్ధాంతాలకు పోయి పార్టీని జాతీయ పార్టీగా మలచి అసలుకే ఎసరు తెచ్చుకోవద్దని హితవు కూడా పలుకుతున్నారు.

### దసరా తర్వాత త్రిశూల్ విధానం

విశాఖ వేదికగా నిర్వహించిన సేనతో సేనాని సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ బలోపేతానికి దసరా తర్వాత త్రిశూల వ్యూహం అనుసరిస్తామని తేల్చి చెప్పారు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఎన్నో సమస్యలను బయటికి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. 10 ఏళ్లపాటు తనను తాను పరీక్షించుకుని పార్టీ పెట్టినట్లు తెలిపారు. పార్టీ పెట్టినప్పుడు తనతో ఉన్నవారు.. కొన్ని సమస్యలు రాగానే వెళ్లిపోయారని.. ఒక ఐడియాలజీ ఉన్నవారు మాత్రమే ఇప్పటికీ తన వెంట ఉన్నారని తెలిపారు. పార్టీని జాతీయ పార్టీగా మార్చేందుకు.. జనసేన నేతలకు మరింత స్థైర్యం, స్థిరత్వం ఉండాలని పేర్కొన్నారు. పార్టీకి తగిలిన దెబ్బలు.. మరింత రాటుదేల్చాయని.. ఎన్ని కష్టాలు వచ్చినా నిలబడ్డాం కాబట్టే ఇప్పుడు ప్రజలకు మేలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరమహిళల సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. పార్టీని ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో పెట్టామో ఇప్పటికే అలాగే ఉన్నట్లు చెప్పుకొచ్చారు.జనసేన పార్టీని మరింత ఉన్నతస్థితికి తీసుకువెళ్లేందుకు దసరా పండగ తర్వాత త్రిశూల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జనసేన కార్యకర్తల గుర్తింపు.. నాయకత్వం, భద్రత కోసం ఈ త్రిశూల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీలోని క్రియాశీల సభ్యుడినిపార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానమయ్యేలా కమిటీ వేస్తామని చెప్పారు. రాజకీయాలంటే.. బిజినెస్, డబ్బు సంపాదిన కాదని పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం, స్థిరత్వం రావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అలా ఉన్నప్పుడే ప్రాంతీయ పార్టీగా ఉన్న జనసేన.. జాతీయ పార్టీగా ఎదుగుతుందని వెల్లడించారు. 2019లో తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయిన తర్వాత.. తాను




రాజకీయాల్లో వెనక్కి వెళ్లిపోతానని అందరూ భావించారని పేర్కొన్నారు.ఆ ఒక్క ఓటమితో దశాబ్దకాలం సినిమాలపై దృష్టి సారించలేకపోయానని.. అయినా తట్టుకొని నిలబడ్డామని.. ఆ కారణంగానే ప్రస్తుతం రికార్డు స్థాయి విజయం సాధించి.. అధికారంలోకి రాగలిగామని పవన్ కళ్యాణ్ తెలిపారు. అధికారం చేతిలో ఉన్నప్పటికీ.. కాంట్రాక్టులు తీసుకోలేదన్నారు. జనసేన పార్టీ లక్ష్యం రాష్ట్రం, దేశం అభివృద్ధే అని తేల్చి చెప్పారు. జనసేన నేతలందరికీ ఐడియాలజీతో పాటు వ్యూహాలు కూడా ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.పార్టీ పెట్టినపుడు ఉన్న కొందరు వ్యక్తులు.. కొన్ని చిన్న చిన్న సమస్యలు వచ్చాయని పారిపోయారని.. తన ఐడియాలజీతో ఉన్నవారే ఇప్పటికీ తనతో నడుస్తున్నారని పవన్ కళ్యాణ్ వివరించారు. ఎలాంటి ఆలోచన, భావన లేకుండానే పార్టీలు పెట్టేస్తామా అని ప్రశ్నించారు. నిస్వార్థంగా పనిచేస్తున్నామని.. అందుకే మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. 2019-2024 మధ్య జనసేనను అనేక రకాలుగా బాధలు పెట్టారని.. అయినా ప్రధానమంత్రిని గానీ, హోంమంత్రిని గానీ సాయం అడగలేదని.. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీని మూసేసుకోవడమే బెటర్ అనుకున్నానని పవన్ కళ్యాణ్ చెప్పారు.జనసేన వీరమహిళలు పేరంటాలకు వెళ్లాలని అదే సమయంలో పోరాటాలు కూడా చేయాలని జనసేనాని పిలుపునిచ్చారు. ప్రజలు బాగుండాలని కోరుకుంటామని.. అందుకు ఎంతదూరమైనా వెళ్తామని చెప్పారు. జనసేన భవిష్యత్తును ప్రజలు చూశారని.. సినిమా హీరోల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయని వెల్లడించారు. కమ్యూనిస్ట్, సోషలిస్ట్ అనే చైనా, రష్యా వంటి దేశాల రాజకీయాల్లో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. ఇస్లామిక్ పాటించే అరబ్ దేశాల్లో నివసించే మహిళలకు డ్రైవింగ్ హక్కులు కూడా వచ్చాయని గుర్తు చేశారు. కాలం మారుతున్న కొద్దీ.. మనుషులు, సిద్ధాంతాలకు మార్పులు తథ్యమని చెప్పారు.

## విద్యాపరంగా నాణ్యత పెంచడానికి నేను ఏంచేయాలి

కమలాపురం: 999 :కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి లోకేష్ బిఎ ఎకనమిక్స్ ద్వితీయ సంవత్సరం తరగతి గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భావిభారత పౌరులను తయారు చేయడంలో విద్యాశాఖ కీలకమైనది, కష్టమైనది అయినా భావిభారత పౌరులను తయారుచేసే విద్యాశాఖను కోరి తీసుకున్నా. విద్యాపరంగా నాణ్యత పెంచడానికి మంత్రిగా నేను ఏంచేయాలో చెప్పాల్సిందిగా సూచనలు అడిగారు. విద్యార్థులు స్పందిస్తూ ఫ్యాకల్టీ పెంచాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళాశాల సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థులు విజ్ఞప్తిచేశారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం తమకు చాలా ఉపయోగకరంగా ఉందని విద్యార్థినులు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, యోగి వేమన యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ అల్లం శ్రీనివాసరావు, విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి నుంచి క్వాంటమ్ సేవలు




**అమరావతి, సెప్టెంబర్ 2, 999**

ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30 అద్దె చొప్పున ఐబీఎంకు కేటాయిస్తూ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం.. ప్రభుత్వ సంస్థగా దీనిని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు కోసం సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల స్థలం కూడా కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఎఖఅఅ) ఏర్పాటు కానుంది. తాజాగా ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30లు అద్దె చెల్లించేలా ఏపీ ప్రభుత్వం రాయితీపై ఐబీఎం సంస్థకు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా ఐబీఎం సంస్థ 4 ఏళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది.ఈ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వ సంస్థలు, విద్యాపరమైన అంశాలకు కేటాయిస్తారు. ఈ మేరకు ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీ లో 2000 చదరపు అడుగుల్లో.. 133 క్యూబిట్, 5కె గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. మరోవైపు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో వివిధ శాఖల అధికారులను బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చా?లనే ఉద్దేశంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు.రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించనున్నాయి. ఎల్‌అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్వాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుంది. ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తుంది.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రహ్మాన్

## 'పెద్ది' ఫస్ట్ సింగిల్ త్వరలో రిలీజ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా స్పెక్టకిల్ పెద్ది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంట్ చేస్తున్నారు. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్, రామ్ చరణ్ మేకోవర్ ఫ్యాన్స్‌లో, సినిమా లవర్స్‌లో అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.మేకర్స్ ఇప్పుడు ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న పెద్ది ఫస్ట్ సింగిల్ త్వరలో రాబోతున్నట్లు అనౌన్స్ చేశారు. రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సాన, ఏఆర్ రహ్మాన్ స్టూడియోలో వున్న ఫోటోని షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.పెద్ది కోసం ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రహ్మాన్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. ఆడియన్స్, ఫ్యాన్స్ కు ఎప్పటికీ గుర్తుండిపోయే సాంగ్స్ ని రెడీ చేశారు. ఈ చిత్రంలో జాన్వి కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కూడా కీలక పాత్రల్లో కనిపించున్నారు.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్.పెద్ది మార్చి 27, 2026న పాన్ ఇండియా గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.నటీనటులు: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ




# ఇక ఏడాదికో సినిమా చేస్తా

### - ఘాటీపై రానాతో ఇంటర్వ్యూలో అనుష్క

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పించగలిగిన అనుష్క ఇప్పుడు 'ఘాటీ-' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ఆంధ్రా- ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది.




'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ-' నిలుస్తుంది. ఇందులోని వయొలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తిండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'శీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుందని చెప్పారు. ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోందని రానా అడగ్గా దానికి స్వీటీ- నవ్వుతూ బదులిచ్చారు. మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తానని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీ-వలే చెప్పిన విషయం తెలిసిందే.

# శ్రీదేవి చాల్‌బాజ్ రీమేక్‌పై వార్తలు

### జాన్వీ కపూర్‌తో తీసే ఆలోచనలు

శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు- తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు- బాలీవుడ్ మీడియా పేర్కొంది. ఈ రీమేక్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట. గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు- పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు- వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ- వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీ-వలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది. దీనితో పాటు- తెలుగులో 'పెద్ది'లో నటిస్తున్నారు.





## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో డ్రాగన్

### హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్

జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం స్పీడ్ గా జరుపుకుంటోంది. అయితే ఇందులో ఎవరు హీరోయిన్ అనే ప్రశ్న అందరిలోనూ ఉంది. ఈ మధ్య ఓ పేరు బాగా వినిపిస్తోంది. కానీ ఆమెనే తీసుకుంటున్నారా లేదా అనేది ఒక సస్పెన్స్. దానికి నిర్మాత క్లారిటీ- ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి. సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఈవెంట్ ను తాజాగా హైదరాబాద్ లో నిర్వహించారు. ఇందులో ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణి వసంత్ హీరోయిన్ అంటే ఆమె గురించి తాను ఎంక్వయిరీ చేసినట్లు- తెలిపాడు. ఆమె గురించి తనకు షాకింగ్ విషయాలు తెలిశాయన్నాడు. రుక్మిణి వసంత్ ఇప్పుడు మామూలు హీరోయిన్ కాదు. ఆమె చేతిలో వరుసగా పెద్ద సినిమాలే ఉన్నాయి. కాంతార-2 సినిమాలో ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. ఆ తర్వాత టాక్సిక్ లో కనిపించబోతోంది. అలాగే ఎన్టీఆర్ సినిమాలోన ఆమెనే హీరోయిన్ గా చేస్తోంది. ఈ మూవీ తర్వాత ఫుల్ బిజీగా గడపబోతోంది అంటూ తెలిపాడు. దీన్ని బట్టి ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాలో కచ్చితంగా రుక్మిణి వసంత్ ను ఫిక్స్ చేశారని తేలిపోయింది. ఆమె పేరు చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పుడు నిర్మాత స్వయంగా చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చేసింది. దీనిపై త్వరలోనే అఫీషియల్ ప్రకటన కూడా రాబోతోందంట. రుక్మిణి వసంత్ ప్రస్తుతం సౌత్ లో పెద్ద సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది. ఆమె ఎన్టీఆర్ సరసన సూపర్ గా సెట్ అవుతుందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

### ఆడుదాం ఆంధ్రలో

# 40 కోట్లు లూటీ

**తిరుపతి, సెప్టెంబర్ 2, 999**

మాజీ మంత్రి రోజా( అరెస్టు తప్పదా? వారం రోజుల్లో ఆమె అరెస్టు ఉంటుందా? కూటమి నేతలు చెబుతున్న మాటల్లో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. శాప్ చైర్మన్ గా ఉన్న రవి నాయుడు అనే నేత రోజా అరెస్టు ఉంటుందని ప్రకటన చేశారు. వారం రోజుల్లో ఆమె అరెస్టు తప్పదని ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. వైసిపి హయాంలో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టింది. అన్ని జిల్లాల నుంచి వివరాలు సేకరించింది. అయితే పోటీల నిర్వహణ, క్రీడాకారుల నజరానాలు, క్రీడా పరికరాలకు కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలింది. దీనికి బాధ్యులను చేస్తూ మాజీమంత్రి ఆర్కే రోజాతో పాటు అప్పటి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నంలో ఉంది కూటమి. తప్పకుండా మాజీ మంత్రి రోజా అరెస్టు ఉంటుందని ఎప్పటినుంచో ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు ఆ సమయం ఆసన్నం అయినట్లు తెలుస్తోంది. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విచారణ పూర్తయింది. 40 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు విజిలెన్స్ ఎంక్వైరీలో తేలినట్లు సమాచారం.అయితే మహిళా నేతగా ఉన్న రోజా అరెస్టు విషయంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే వైసిపి హయాంలో చాలా దూకుడుగా ఉండేవారు రోజా. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేవారు. ఈ క్రమంలోనే ఆమెపై ఒక రకమైన నెగిటివ్ ప్రభావం కూడా ఉంది. ఆమె తీరుపై ప్రజల్లోనే భిన్నాభిప్రాయం ఉంది. అందుకే ఆమె అరెస్టు విషయంలో ఎటువంటి ఇబ్బందులు వచ్చే అవకాశం లేదని.. ప్రజల్లో నెగిటివ్ అనేది ఉండదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే రోజా అరెస్టు జరిగితే వైసిపి దానిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతోంది. కానీ కూటమి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాలో ప్రతి జిల్లాలో జరిగిన అవినీతిని పక్కా ఆధారాలతో బయట పెట్టేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి తన విషయంలో అరెస్టు ఉండదని రోజా భావించారు. మహిళా నేతగా తనవరకు వస్తే కూటమి ప్రభుత్వంపై నెగిటివ్ వస్తుందని అంచనా వేసుకున్నారు. కానీ ఆడుదాం ఆంధ్రాలో రోజా అవినీతిని కళ్లకు కట్టినట్లు ఆధారాలతో చూపించి.. అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అయితే విజిలెన్స్ నివేదికను ఆధారంగా చేసుకుని ఏసీబీ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తారా? లేకుంటే సిఐడి ద్వారా అరెస్టుకు చర్యలు తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. రోజాను అరెస్టు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆమె మాజీ మంత్రి కాబట్టి. అయితే రోజా విషయంలో కొద్ది రోజులపాటు ప్రభుత్వం ఆలోచన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన మిచెల్ స్టార్క్



ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు మంగళవారం ప్రకటించాడు. తన కెరీర్‌ను సుదీర్ఘ కాలం కొనసాగించేందుకు, ముఖ్యంగా టెస్టు క్రికెట్, 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్‌పై సంపూర్ణంగా దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు 35 ఏళ్ల స్టార్క్ వెల్లడించాడు. మరో ఆరు నెలల్లో టీ20 ప్రపంచకప్ జరగనుండగా అతను ఈ ప్రకటన చేయడం గమనార్హం.భవిష్యత్తులో ఆస్ట్రేలియా జట్టు అత్యంత కఠినమైన షెడ్యూల్‌ను ఎదుర్కోనుంది. భారత్‌లో ఐదు టెస్టుల పర్యటన, యాషెస్ సిరీస్, దక్షిణాఫ్రికా పర్యటనలతో పాటు 2027 వన్డే ప్రపంచకప్ వంటి కీలక టోర్నీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శారీరకంగా, మానసికంగా తాజాగా, అత్యుత్తమ ఫిట్‌నెస్‌తో ఉండేందుకే పొట్టి ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు స్టార్క్ వివరించాడు. "నాకు ఎప్పుడూ టెస్టు క్రికెట్టే అత్యధిక ప్రాధాన్యత. ఆస్ట్రేలియా తరఫున ఆడిన ప్రతి టీ20 మ్యాచ్‌ని ఆస్వాదించాను. ముఖ్యంగా 2021 ప్రపంచకప్ గెలవడం మర్చిపోలేని అనుభూతి. రాబోయే కీలక సిరీస్‌ల కోసం సంసిద్ధంగా ఉండాలంటే ఇదే సరైన మార్గం" అని స్టార్క్ పేర్కొన్నాడు.మిచెల్ స్టార్క్ తన టీ20 కెరీర్‌లో ఆస్ట్రేలియా తరఫున 65 మ్యాచ్‌లు ఆడి 79 వికెట్లు పడగొట్టాడు. ఆడం జంపా తర్వాత ఆసీస్ తరఫున ఈ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. 2021లో ఆస్ట్రేలియా తొలిసారి టీ20 ప్రపంచకప్ గెలవడంలో స్టార్క్ కీలక పాత్ర పోషించాడు.స్టార్క్ నిర్ణయంపై ఆస్ట్రేలియా సెలెక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ స్పందిస్తూ ప్రశంసలు కురిపించారు. "మిచ్ తన టీ20 కెరీర్ పట్ల గర్వపడాలి. తన వికెట్లు తీసే సామర్థ్యంతో ఎన్నోసార్లు ఆస్ట్రేలియాకు అద్భుత విజయాలు అందించాడు. అతను టెస్టు, వన్డే ఫార్మాట్లలో కొనసాగాలని నిర్ణయించుకోవడం మాకు సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు. కాగా, అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టును ప్రకటించిన రోజే స్టార్క్ ఈ రిటైర్మెంట్ నిర్ణయం తీసుకోవడం విశేషం.

### నష్టాల్లో ముగిసిన

# షేర్ మార్కెట్లు ..

**- 45 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ,206 పాయింట్లు పతనమైన సెన్సెక్స్**

**- జీఎస్టీ మండలి సమావేశం, ఎఫ్-ఓ ఎక్స్‌పైరీపై ఇన్వెస్టర్ల ఆందోళన**

**- బ్యాంకింగ్, ఆటో షేర్లలో అమ్మకాలు**

**మంగళవారం స్వల్పంగా బలపడి 88.16 వద్ద స్థిరపడిన రూపాయి**

దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడుదొడుకుల మధ్య నష్టాలతో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్‌లో సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, జీఎస్టీ మండలి సమావేశం, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్%ఁ%ఓ) గడువు ముగింపు నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో భారీగా లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు ఆరంభ లాభాలను కోల్పోయి చివరికి నష్టాల్లో స్థిరపడ్డాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 206.61 పాయింట్లు క్షీణించి 80,157.88 వద్ద స్థిరపడింది. ఉదయం 80,520.09 పాయింట్ల వద్ద సానుకూలంగా మొదలైన సెన్సెక్స్, ఒక దశలో 80,761.14 పాయింట్ల ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. అయితే, అమ్మకాల ఒత్తిడి పెరగడంతో నష్టాల్లోకి జారుకుంది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 45.45 పాయింట్లు నష్టపోయి 24,569.60 వద్ద ముగిసింది."మంచి స్థూల ఆర్థిక గణాంకాలతో వచ్చిన ఆరంభ లాభాలను దేశీయ మార్కెట్లు నిలుపుకోలేకపోయాయి. జీఎస్టీ మండలి సమావేశం, ఎఫ్%ఁ%ఓ ఎక్స్‌పైరీ కారణంగా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ముఖ్యంగా బ్యాంకింగ్ స్టాక్స్ పతనానికి దారితీశాయి" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ బ్యాంక్ సూచీ 341 పాయింట్లు, నిఫ్టీ ఆటో 75 పాయింట్లు, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 170 పాయింట్ల మేర నష్టపోయాయి. అయితే, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ సూచీ మాత్రం 631 పాయింట్లు లాభపడి మార్కెట్లకు కొంత ఊరటనిచ్చింది. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి.ఇక కరెన్సీ మార్కెట్‌లో, డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా 0.05 పైసలు బలపడి 88.16 వద్ద ట్రేడ్ అయింది. రానున్న రోజుల్లో రూపాయి 87.85 నుంచి 88.40 మధ్య కదలాడవచ్చని, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐలు) అమ్మకాల వైపే మొగ్గు చూపుతుండటంతో మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది అంచనా వేశారు.



Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO